జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 151 విశాఖపట్నం ఆదివారం 14 ఫిబ్రవరి 2021 8 పేజీలు వెల : 5.00


## సామాన్యుల కోసమే మా బడ్జెట్

### లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ప్రజాపాలన) :** సంపన్నులు, ఆశ్రిత పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రం బడ్జెట్ తీసుకొచ్చిందని విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గట్టిగా బదులిచ్చారు. తమకు మిత్రులంటే ఈ దేశ సామాన్య ప్రజలేనని, వారికోసమే బడ్జెట్ రూపొందించామని తెలిపారు. బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చకు శనివారం ఆమె సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, విపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్‌పై ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆత్మనిర్భర్ భారత్‌కు బడ్జెట్ బాటలు 2021-22 ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన కేంద్ర బడ్జెట్.. భారత్ ఆత్మనిర్భర్‌గా అవతరించేందుకు బాటలు వేస్తోందని ఆర్థిక మంత్రి తెలిపారు. కరోనా మహమ్మారి సవాళ్లు ఎదురైనప్పటికీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని, దీర్ఘకాలం కోసం పెట్టుకున్న లక్ష్యాలను సాధించేందుకు అనేక సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. ఈ సంస్కరణలతో భారత మరింత ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని తెలిపారు.

**మా ప్రభుత్వం ప్రజల కోసమే..**

"ఆశ్రిత పెట్టుబడిదారుల కోసమే బడ్జెట్ తెచ్చామని విపక్షాలు అంటున్నాయి. కానీ మా ప్రభుత్వం సంపన్నుల కోసం పనిచేయట్లేదు.. మాకు మిత్రులంటే ఈ దేశ సామాన్య ప్రజలే. వారి కోసమే ప్రధాని మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది" అని ఆర్థిక మంత్రి విపక్షాలపై విరుచుకుపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చామని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ. 73వేల కోట్లు కేటాయించామని తెలిపారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో ఈ సారి ఆరోగ్యరంగానికి అధిక ప్రాధాన్యం కల్పించామని నిర్మలా సీతారామన్ చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా తెలిపిందని అన్నారు. దేశీయ వ్యాపార నైపుణ్యాలు, భారత యువతపై తమకు అపారమైన నమ్మకముందని ఆర్థిక మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. వారికోసం ఎన్నో సంస్కరణలు చేపట్టామని చెప్పారు. బడ్జెట్, రైతుల ఇలా అనేక అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుడు కథనాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు.

## ట్రాక్టర్ నడుపుతూ సభా వేదికకు రాహుల్



**జైపూర్ (ప్రజాపాలన) :** కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ నేడు రాజస్థాన్‌లో పర్యటిస్తున్నారు. అజ్మేర్‌లోని రూపన్‌గఢ్‌లో అన్నదాతలు చేపట్టిన మహాపంచాయతీలో పాల్గొన్న ఆయన.. రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అయితే ఈ బహిరంగ సభకు రాహుల్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రావడం విశేషం. రాజస్థానీ సంప్రదాయంలో తలపాగా ధరించిన రాహుల్.. ట్రాక్టర్ నడుపుతూ సభా వేదిక వద్దకు వచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ ట్రాక్టర్‌పై చెరోవైపు కూర్చున్నారు. అనంతరం రెండు ట్రాక్టర్ ట్రాలీలతో ఏర్పాటు చేసిన వేదికపై నిల్చుని రాహుల్ సాగు చట్టాలపై ప్రసంగించారు. రాహుల్ ట్రాక్టర్ నడుపుతున్న ఫొటోలను కాంగ్రెస్ పార్టీ తమ ట్విటర్ ఖాతాలో షేర్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై ఆయన మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వ్యవసాయమనే వ్యాపారాన్ని ప్రధాని తన స్నేహితులకు అప్పగించాలనుకుంటున్నారని అందుకే కొత్త చట్టాలు తీసుకొచ్చారని దుయ్యబట్టారు. 'దేశంలోని 40శాతం మందికి వ్యవసాయంతో సంబంధం ఉంది. వీరిలో రైతులు, చిన్న, మధ్య తరహా వ్యాపారులు, కూలీలు ఉన్నారు. ఇలా ఉన్న వ్యవసాయ వ్యాపారాన్నంతా మోదీ తన స్నేహితులకు ఇవ్వాలని చూస్తున్నారు. సాగు చట్టాల ఉద్దేశం ఇదే" అని రాహుల్ ఆరోపించారు. సాగు చట్టాలతో రైతులకు అవకాశాలు ఇచ్చామని ప్రధాని అంటున్నారని, అయితే ఆయన చెబుతున్న అవకాశాలు.. ఆకలి, నిరుద్యోగం, ఆత్మహత్యలేనని దుయ్యబట్టారు.

## జమ్మూకశ్మీర్‌కు తగిన సమయంలో రాష్ట్రహోదా

### జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం : అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ప్రజాపాలన) :** కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూకశ్మీర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ బిల్లుపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. సరైన సమయంలో రాష్ట్ర హోదా ఇస్తామంటూ వ్యాఖ్యానించారు. బిల్లు తేవడమంటే రాష్ట్ర హోదా ఇవ్వబోమని కాదన్నారు. రాష్ట్ర హోదా ఇవ్వబోమని ఈ బిల్లులో ఎక్కడా లేదని, దీనిపై విపక్షాలు వక్రభాష్యాలు చెబుతున్నాయంటూ మండిపడ్డారు. గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ ఏంచేసిందని ప్రశ్నించారు. హింస, అశాంతితో కూడిన పాత రోజులు కశ్మీర్‌లో మళ్లీ రావన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో అధికార పంపిణీ జరుగుతోందన్నారు. పంచాయతీలకు పరిపాలన, ఆర్థికపరమైన అధికారాలు కల్పించినట్టు తెలిపారు. జమ్మూకశ్మీర్‌పై ప్రతి అంశానికీ వివరణ ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కేంద్ర ప్రభుత్వం జమ్మూకశ్మీర్ అభివృద్ధిపై దృష్టిపెట్టిందన్నారు. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే మోదీ సర్కార్ ప్రాథమ్యమని తెలిపారు. పునర్ వ్యవస్థీకరణ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా కొందరు సభ్యులు ఈ ప్రాంతం తిరిగి రాష్ట్ర హోదా పొందుతుందన్న విశ్వాసం తమకు లేదంటూ చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానమిచ్చారు. తగిన సమయంలో రాష్ట్ర హోదా కల్పిస్తామని వ్యాఖ్యానించారు. జమ్మూకశ్మీర్‌లో అధికార పంపిణీ, అధికార వికేంద్రీకరణ జరిగిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో 51శాతానికి పైగా పోలింగ్ జరగడాన్ని ఆయన ప్రస్తావించారు. తమ ప్రత్యర్థులు కూడా ఎత్తి చూపని విధంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగాయని తెలిపారు.

**2022 కల్లా 25వేల ప్రభుత్వ ఉద్యోగాలు!**

ఈ ప్రాంతంలో రెండు ఎయిమ్స్ పనులు ప్రారంభమయ్యాయని, కశ్మీర్ వ్యాలీకి 2022 కల్లా రైలు మార్గం ఏర్పాటవుతుందని చెప్పారు. అక్కడి ప్రజలెవరికీ భూములు కోల్పోతామన్న ఆందోళన అవసరం లేదన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన మిగతా 2లో..

## కరోనా కేసులు తగ్గుతున్నాయని.. నిర్లక్ష్యం వద్దు!

### జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించిన డబ్ల్యూహెచ్‌ఓ

**జెనీవా, ప్రజాపాలన :** ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ 19 పాజిటివ్ కేసులు తగ్గుముఖం పట్టడం ఊరటనిస్తున్నప్పటికీ నిబంధనల విషయంలో నిర్లక్ష్యం తగదని ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌ఓ సూచించింది. వైరస్ వ్యాప్తిని అరికట్టడంలో ఆంక్షలు, నిబంధనలే మెరుగ్గా పనిచేశాయని, వాటిపై అలసత్వంగా ఉంటే మళ్లీ ముప్పు రావొచ్చని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానమ్ హెచ్చరించారు. "వరుసగా నాలుగో వారం ప్రపంచవ్యాప్తంగా కరోనా కొత్త కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. వరుసగా రెండో వారం మరణాలు కూడా తగ్గాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు దేశాలు తీసుకున్న పటిష్ఠ ప్రజారోగ్య చర్యలే ఈ తగ్గుదలకు కారణం. కరోనా వ్యాప్తి తగ్గుతుండటం ఆనందకరమే అయినా.. అలసత్వం వైరస్ కంటే ప్రమాదరకమైనది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ దేశం కూడా ఆంక్షలను సడలించకూడదు. ఏ వ్యక్తి కూడా నిబంధనలను పాటించడంలో నిర్లక్ష్యంగా ఉండరాదు. వ్యాక్సిన్లు అందుబాటులోకి వస్తున్న సమయంలోనూ కరోనా వల్ల ప్రాణాలు పోతే మరింత విషాదరకంగా ఉంటుంది" అని టెడ్రోస్ తెలిపారు. డబ్ల్యూహెచ్‌ఓ గణాంకాల ప్రకారం.. ఫిబ్రవరి 8తో ముగిసిన వారంలో ప్రపంచవ్యాప్తంగా 1.9 మిలియన్ల కరోనా కొత్త కేసులు బయటపడ్డాయి. అంతక్రితం వారం ఈ సంఖ్య 3.2 మిలియన్లుగా ఉండటం గమనార్హం. భారత్‌లోనూ కరోనా వ్యాప్తి కట్టడిలోనే ఉంది. భారత్ సహా చాలా దేశాల్లో వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి.

## క్షతగాత్రులను పరామర్శించిన మంత్రులు

**విశాఖపట్నం, ప్రజాపాలన :** అరకు లోయ వద్ద జరిగిన ఘోర ప్రమాదంలో గాయపడి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శనివారం ఉదయం ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని, పర్యాటకశాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ పరామర్శించారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. నిన్న రాత్రి విశాఖ జిల్లా అనంతగిరి మండలం డముకు మలుపు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా.. 23 మంది కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన నలుగురిలో 8నెలల నిత్యఅనే చిన్నారిఉంది. సత్యనారాయణ ఇంటి వద్ద విషాద ఛాయలు బస్సు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో హైదరాబాద్ షేక్‌పేట్‌లోని సత్యనారాయణ ఇంటి వద్ద మిగతా 2లో..

## నేటి రాష్ట్ర స్థాయి నిర్మాణ సదస్సుకు సర్వం సిద్ధం

### కమిటీల నియామకంపై చర్చించిన బహుజన నాయకులు

**విజయవాడ (ప్రజాపాలన) :** అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్,పూలే అంబేద్కర్ రాజనీతి సమితి సంయుక్తంగా నేడు తలపెట్టిన రాష్ట్ర స్థాయి నిర్మాణ సదస్సుకై సర్వం సిద్ధం అయ్యింది. విజయవాడ మాస్టర్ కీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుజన నాయకులు అందరూ నేటి సదస్సు కై కమిటీల నియామకాల గురించి చర్చించారు. పార్లమెంటరీ,అసెంబ్లీ, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీ లను



ఎలా నియమించాలో, వాటి నిర్వహణ ఎలా ఉండాలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్,పూలే అంబేద్కర్ రాజనీతి సమితి నాయకులు పాల్గొన్నారు.

## కొడాలి నానిపై కేసు నమోదుకు ఆదేశం

**అమరావతి, ఫిబ్రవరి 13 (ప్రజాపాలన) :** ఎన్నికల కమిషర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఏపీ పౌరసరఫరాల శాఖమంత్రి కొడాలి నానిపై కేసు నమోదు చేయాలని ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఆదేశించారు. ఈమేరకు కృష్ణా జిల్లా ఎస్పీకి ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందున ఐపీసీ సెక్షన్లు 504, 505, 506 కింద కేసులు నమోదు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.



**మీడియాతో మాట్లాడవద్దని ఆదేశం**

రాష్ట్రంలో ఈ నెల 21న పంచాయతీ ఎన్నికల తుది విడత పోలింగ్ ముగిసే వరకు మీడియాతో మాట్లాడవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి శ్రీవేంకటేశ్వరరావు (నాని)ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ నిన్న ఆదేశించారు. అప్పటి వరకు మంత్రి సమావేశాల్లోగానీ, బృందాలతోగానీ మాట్లాడరాదని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వస్తాయన్నారు. కృష్ణా జిల్లా కలెక్టరు, ఎస్పీ, విజయవాడ పోలీసు కమిషనర్ ఈ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు.

**ఏం జరిగిందంటే..**


మంత్రి కొడాలి నాని శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఎస్ఈసీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా, ఎన్నికల సంఘం ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని, దానిపై శుక్రవారం సాయంత్రంలోగా వివరణ ఇవ్వాలని రమేశ్‌కుమార్ ఆయనకు షోకాజ్ నోటీసిచ్చారు. మంత్రి తన న్యాయవాది చిరంజీవి ద్వారా ఎస్ఈసీకి బదులిచ్చారు. తాను ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని, తొలిదశ పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో ప్రతిపక్ష పార్టీ అరాచకాల్ని బయటపెట్టే క్రమంలో మీడియా సమావేశం నిర్వహించానని నాని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధ సంస్థల పట్ల తనకు గౌరవం ఉందని, ప్రత్యేకించి ఎన్నికల కమిషన్‌ను గౌరవిస్తానని, షోకాజ్ నోటీసు ఉపసంహరించుకోవాలని మంత్రి కోరారు. దానితో సంతృప్తి చెందని రమేశ్‌కుమార్... మంత్రిపై చర్యలు మిగతా 2లో..





# కనుమరుగవుతున్న అనంత చరిత్ర


రాతి మంచం రాయదుర్గం


Bukkapatnam Sati


సమాధుల మీద వెలసిన 30 అడుగుల బండలు


ఏనుగు గుహలు



అనంతపురం చరిత్ర విజయనగర సామ్రాజ్యం ఆరంభంతో మొదలైంది. ఈ నగరానికి కర్ణాటకకు చెందిన వడియార్ వంశమునకు చెందిన అనంత రసు అనే రాజు పేరు మీద అనంతపురము అనే పేరు వచ్చింది. అంతకు ఎంతో కాలం ముందు విజయనగర సామ్రాజ్య సంస్థాపకులైన హరిహరరాయలు బుక్కరాయ లలోని బుక్కరాయల పేరు మీదుగా ఇక్కడ ఒక చెరువు త్రవ్వించిన కారణంగా బుక్కరాయ సముద్రం అను పట్టణం ఏర్పడింది. నేడు అనంత ఖ్యాతి కలిగిన అనంత జిల్లా పూర్తిగా ప్రమాదపు అంచున ఉన్నట్లుంది. జిల్లాలో శిల్ప కళా సంపద, ఆదిమ మానవుడి రాతలు గీతలు ప్రభుత్వ పరిరక్షణ లేక, చరిత్రకారుల నిర్లక్ష్యం తోడై కనుమరుగవుతున్నది. ఎనిమిది సంవత్సరాల క్రిందట కృష్ణ సత్య విగ్రహం సలకం చెరువులో తస్కరించబడింది, రాయదుర్గంలో రాతి మంచం, హేమవతిలో మానవ ఆకారంలో శివుని విగ్రహం, కంబదూరు ఆలయంలో బ్రహ్మ కమలం, బుక్కపట్నంలో సతి, పెనుకొండలో వెలసిన ప్రశ్వనాథ్, రత్నగిరి కోట, తాడిపత్రిలో వెలసిన చింతల వెంకట రమణ స్వామి గుడి, ఏనుగు గుహలు, ఆదిమ మానవుడు గీసిన చిత్రాలు, కనగానపల్లి శాసనం, విడపనకల్లు, గోరంట్లలో వెలసిన దేవాలయాలు మరుగున పడ్డాయి. కొనకొండ్ల ఈ కొనకొండ్ల, అనంతపురం జిల్లా, వజ్రకరూరు మండలానికి చెందిన గ్రామం. శాసన పరంగాను జినకథనం పరంగాను చూస్తే కుందకుందాచార్యుడు కొనకొండ్ల దాపున గల కొండపై నివసించినట్లు బోధపడుతున్నది. ఇంద్రనంది శృతావతారం పద్మనంది అనే జినగురువు ఇక్కడ నివచించినట్లు తెలుస్తున్నది. దీని అసలు పేరు కుంద కుంద పురం, కుందకుందాచార్యుని అసలు పేరు పద్మనంది అనియు అక్కడ లభించన శాసనాల వలన తెలుస్తున్నది. ప్రస్తుతం ఇక్కడ జినావాశేషములన్నియు కొనకొండ్ల దాపునగల రససిద్ధుల గుట్టపై మనం ఇప్పటికీ చూడవచ్చును. ఇందులో కాయచ్చర్గ భంగిమ బాగా ప్రసిద్ధి చెందినది. నిటారుగా ఏ వంపులు లేకుండా నిలబడి రెండు చేతులను మోకాలివరకు తిన్నగా వ్రేలాడువేయు భంగిమను కాయచ్చర్గ భంగిమ అంటారు. జిన మతానుసారం ఋషభనాథుడు, నేమినాథుడు, మహావీరుడు మినహా మిగిలిన 21 తీర్ధంకరులు ఈ భంగిమలోనే సిద్ధి పొందారు. ఇక్కడ సిద్దచక్రం చెక్కబడి ఉన్నది.రాయదుర్గంహొరాయదుర్గం అంటే రాజాగారికోట. ఈ కోటదాటి ఉత్తరదిశగా 1 కి.మీ. పయనిస్తే మనకు శిద్ధుల గుట్ట కావవస్తుంది. ఇది అసలు జినక్షేత్రం. ఇది యాపనీయ శాఖకు చెందినది.యాపనీయులు జైన మతాచారాలన్నిటినీ సరళంచేసి సామాన్య ప్రజలకు సైతం ఆచరణయోగ్యంగా చేసేవారు. అటువంటి యాపనీయ సంఘమునకు చెందిన జినక్షేత్రం ఇది.జినులు స్త్రీలను మోక్షానికి అనర్హులుగా యెంచి వారిని జైనమతంలో చేర్చుకొనకపోతే యాపనీయులు స్త్రీలుకూడా మోక్షానికి అర్హులేఅని స్త్రీలకు జైనమతంలో ప్రవేశం కల్పించిరి. కంబదూరు ఇది కల్యాణదుర్గంలో తాలూకాలోనిది. ఇక్కడ ఉన్న మల్లేశ్వరస్వామి దేవాలయం ఒకప్పటి జినాలయం. జైన వీరశైవ మత కలహాల తరుణంలో వీరశైవులు విజృంభించి ఇక్కడ ఉన్న జిన్న మతాన్ని ఛ్ఛిన్నాభిన్నం చేసిరి.






అందుకే ఈ ఆలయంలో ఇంకా జినప్రతిమలు కనబడుతున్నవి. శిక్షరం పైన పరియం కాసానం (పద్మాసనం) లో ఉన్న జైనముని ని మనం చూడవచ్చును. ఇక్కడే ఉన్న అక్కమగుడి ఆలయాకృతిని బట్టి ఇదికూడా జినాలయం అని తెలియుచున్నది. అమరాపురం ఈగ్రామం బాలేందు మలధారి అనే జినగురువుచే ప్రభావితమైనది. ఇతడు మూలసంఘము, దేశీయగుణము, పుస్తక్ గుచ్ఛ, ఇనగలి బలికి చెందిన జిన సంఘారామానికి గురువు. జైనమతంలో కూడా బౌద్ధమతంలో వలే అనేక సంఘారామ శాఖలు కలవు. ప్రతి జినగురువును తెలిసేటప్పుడు ఆతని సంఘము, గుణము, గుచ్ఛము విధిగా తెలుపవలెను.ఈ గ్రామం మొత్తం ఒకప్పటి జిన క్షేత్రం.


పాతశివరాంహొఇది మడకశిరా తాలూకాలో కలదు. ఇక్కడ లభించిన ఒక శిలాసా నంలో ఇది ఒకప్పుడు పవిత్ర మైన జినక్షేత్రంగాను, ప్రసిద్ధ జినగురువగు పద్మప్రభమలధారి దేవుని నివాసస్థలం.ఈ జినగురువు కుందకుందాచార్యుడు రచించిన నియమసారంపై వెలువడిన తత్పర్యవృత్తి గ్రంధకర్త. ఈతడు క్రీ.శ.12వ శతాబ్దానికి చెందినవాడు. రత్నగిరి ఇది విజయనగర రాజుల కాలంలో పరసిద్ధిగాంచిన జినక్షేత్రం. ఇచ్చట శాంతినాథుని దేవాలయం కలదు.ఇది చాలా పెద్దది. స్థానిక జైనులతో మరమ్మత్తులు చేయించుకొనబడినది. శాంతినాథుడు జైనుల 16వ తీర్ధంకరుడు. తాడిపత్రి క్రీ.శ. 12వ శతాబ్దంలో ఇది జైనుల క్షేత్రమని తెలియుచున్నది. క్రీ.శ.1198లో ఉదయాదిత్యుడనే సామంత ప్రభువు ఇచ్చటగల చంద్రనాధ పార్శ్వనాధ జినాలయానికి భూమిదానమిచినట్లు ఇక్కడ ఒక శాసనం కలదు.తొగరకుంట క్రీ.శ. 11-12వ శతాబ్దంలో ఇది జైనుల చంద్రప్రభువు తీర్ధంకరుడి క్షేత్రమని తెలియుచున్నది. ఆరవ చాళుక్య విక్రమదిత్యుడు రాజ్యం చేస్తున్న తరుణంలో ఆతని సామంత రాజు ఇక్కడ జినాలయమునకు భూమిని దానం చేసినట్లు ఇక్కడ లభించిన శాసనం తెలుపుచున్నది. పెనుగొండ ఇది ప్రఖ్యాత జినక్షేత్రమని జినసారస్వతంలో కీర్తించబడినది.పైగా పెనుగొండ యావద్భారతంలో గల నాలుగు జినవిద్యాకేంద్రాలలో ఒకతిగా జిన కథన,ఉలు తెలుపుచున్నవి.మిగిలిన్ మూడు ఢిల్లీ, కొల్హాపూర్, జినకంచి. విజయనగర రాజుల పాలనలో కూడా పెనుగొండ జినక్షేత్రంగా ప్రసిద్ధి చెందినది. ఇక్కడ అజితనాధుని, పార్శ్వనాధుని బసదులను లేదా జినాలయములు ఇప్పటికీ తెలుయుచున్నవి. అజితనాధుడు రెండవ తీర్ధంకరుడు. ఏనుగు ఆతని లాంచనము. పార్శ్వనాధుడు 23వ తీర్ధంకరుడు. ఇచట కల అజితనాధ దేవాల్యం దక్షిణ శిఖరం కలిగి ఉన్నది.అంటే హిందూ దేవాలయాల శిఖరాల ను పోలిన శిఖరాకృతి. ఈ అజితనాధ జినాలయం శీఖరం మార్పు జైనమతం చివరి దశ లో జరిగి ఉండవచ్చును. అది యును విజయనగర రాజుల లోనే ఈ మార్పు జైరిగి ఉండవచ్చును.

డా. ముచ్చుకోట సురేష్ బాబు,
రాష్ట్ర అధ్యక్షులు ప్రజా సైన్స్ వేదిక,
వైష్ణవ శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శి,
గౌతమ్ బుద్ద డెవలప్మెంట్ సొసైటీ మరియు రెసిడెన్షియల్
వెల్ఫేర్ అసోసియేషన్


మానవ ఆకారంలో ఉన్న శివుడు, హేమావతి













## జమ్మూకశ్మీర్‌కు తగిన సమయంలో రాష్ట్రహోదా

(మొదటిపేజీ తరువాయి)

భూమి ప్రభుత్వం వద్ద ఉందని చెప్పారు. 2022 నాటికి జమ్మూకశ్మీర్‌లో 25వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. అనంతరం జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లును లోక్‌సభ ఆమోదించింది.జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టులో రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాజ్యసభలో ఆమోదం పొందిన జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.భూమి ప్రభుత్వం వద్ద ఉందని చెప్పారు. 2022 నాటికి జమ్మూకశ్మీర్‌లో 25వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. అనంతరం జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లును లోక్‌సభ ఆమోదించింది. జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టులో రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాజ్యసభలో ఆమోదం పొందిన జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## క్షతగాత్రులను పరామర్శించిన మంత్రులు

(మొదటిపేజీ తరువాయి)

విషాదం ఛాయలు అలముకున్నాయి. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను బంధువులు ఓదారుస్తున్నారు. మధ్యాహ్నం నలుగురు కుటుంబ సభ్యులు విశాఖ పట్నం వెళ్లనున్నారు. క్షతగా త్రుల వైద్యానికి సంబంధించి సమాచారం తెలియడం లేదని సత్యనారాయణ బంధువుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఎప్పటి క ప్పుడు సమాచారం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కొడాలి నానిపై కేసు నమోదుకు ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటూ శుక్రవారం రాత్రి ఏడు పేజీల సుదీర్ఘ ఉత్తర్వులు జారీ చేశారు.

**విలేకర్ల సమావేశంలో మంత్రి నాని వ్యాఖ్యలివీ..**

'చంద్రబాబు మానసిక పరిస్థితి బాలేదు. ఆయనకు, ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్‌కు పరీక్ష చేయించి, ఎర్రగడ్డ ఆసుపత్రిలో వారికి తగిన వైద్యం అందించాలి. తర్వాత విడతల్లో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో జగన్ ప్రభంజనాన్ని, వైకాపా గెలుపును చంద్రబాబు, నిమ్మగడ్డ రమేశ్ వీళ్లంతా కట్టగట్టుకుని అడ్డం నిలబడినా ఆపలేరు. జగన్నాథ రథచక్రాల కింద నలిగిపోతారు. రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు డోర్‌డెలివరీ చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వచ్చి, పంచాయతీ ఎన్నికల్లో వైకాపాకు సీట్లు పెరుగుతాయని భయంతో తెదేపా ఫిర్యాదు చేస్తే రమేశ్‌కుమార్ ఆపేశారు' అని మంత్రి వ్యాఖ్యానించారు. ఎస్ఈసీపై చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంపై విలేకర్లు ప్రస్తావించగా మంత్రి స్పందిస్తూ.. 'వీళ్లంతా డ్రామా ఆర్టిస్టులు. నిమ్మగడ్డ రమేశ్, చంద్రబాబు వేర్వేరని రాష్ట్రంలో ఎవరూ అనుకోవట్లేదు. ఈయన చెప్పింది ఆయన చేస్తారు.. ఆయన చేసేటప్పుడు ఈయన్ను సంప్రదిస్తారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఆగిపోవడం, పంచాయతీ ఎన్నికలు ముందుకు రావడం, వాటిని ఇన్ని విడతలుగా పెట్టడం ఇవన్నీ హైదరాబాద్‌లోని హోటల్‌లో సమావేశాలు పెట్టుకుని ఎలా చేశారో చూశాం కదా. మొదటి విడత ఎన్నికలయ్యేసరికి ప్రజలు చంద్రబాబుకు గూబగుయ్యిమనిపించారు. మేం ఒక్కటై జగన్‌ను ఇబ్బంది పెడుతున్నామని ప్రజలు భావించి ఇలా తీర్పునిస్తున్నారేమో అనుకుని వెటంటనే స్టాండ్ మార్చేసి కేంద్రానికి ఎస్ఈసీపైన చంద్రబాబు లేఖలు రాస్తారు. ప్రెస్‌మీట్లు పెట్టి నిమ్మగడ్డను తిడతాను అంటారు. నాకు అడ్వాంటేజ్ అవుద్ది నువ్వు తిట్టుకో అని ఈయన చెబుతారు. మీ డ్రామాలన్నీ కట్టిపెట్టండి' అని మంత్రి అన్నారు. లోకేశ్‌ను చిత్తూరుజిల్లాలో సర్పంచిగా పోటీ చేయమనండి.. అతణ్ని ఓడించలేకపోతే రాష్ట్రాన్ని వదిలిపోతా అని వ్యాఖ్యానించారు.

## రెండవ శనివారం పాఠశాల నిర్వహించిన మదర్‌థెరిస్సా పాఠశాల



**దాచేపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాపాలన) :** దాచేపల్లి మండలంలోని కొన్ని పాఠశాలలు ప్రభుత్వ మాటను ధిక్కరించి రెండో శనివారం కూడా పాఠశాలలను నిర్వహించాయి. అందులో ముఖ్యంగా మదర్ థెరిస్సా, పలు పాఠశాలలు సెలవు రోజు కూడా తరగతులు నిర్వహించారు. ఒక పాఠశాలకు ఒక న్యాయం ఈ పాఠశాలకు ఒక న్యాయమా అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మండల విద్యాశాఖ అధికారికి తెలిసి కూడా పట్టించుకోవడం లేదు. ఇక నుంచి అయినా అన్ని పాఠశాలలకు సమ న్యాయం చేకూర్చాలని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఫోటోలు తీసుకున్నా పాత్రికేయులపై పాఠశాల యాజమాన్యం సులకనగా మాట్లాడారు. అంతేకాకుండా స్కూల్ యాజమాన్యాన్ని రెండో శనివారం పాఠశాలను నిర్వహించ కూడదు అని పాత్రికేయుడు ప్రశ్నించగా వారిపై అసబ్యాంగ మాట్లాడ్డారు పాఠశాల యాజమాన్యం. అదేమిటని ప్రశ్నించగా మీరు ఎవ్వరికి అయినా చెప్పుకో మని మీ ఇష్టం వచ్చింది రాసుకోండి అని మదర్ తెరిస్సా యాజమాన్యం పాత్రికేయులపై మండిపడ్డారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా రెండో శనివారం ఏ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించడానికి అనుమతి లేదని వారు తెలియజేశారు. అలా నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

# త్వరలో దేశవ్యాప్తంగా కళ్యాణమస్తు

## ఏడాదిన్నరలో చెన్నైలో అమ్మవారి ఆలయ నిర్మాణం పూర్తి : టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**తిరుమల, ఫిబ్రవరి 13 (ప్రజాపాలన) :** ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు దేశవ్యాప్తంగా త్వరలో కళ్యాణమస్తు కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రారంభిస్తామని టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. శనివారం చెన్నైలో శంఖుస్థాపన చేసిన శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణం ఏడాదిన్నరలో పూర్తి చేయడం లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. చెన్నై జిఎన్ చెట్టి వీధిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శనివారం నిర్వహించిన శంఖుస్థాపన, తమిళనాడు లో గుడికో గోమాత ప్రారంభ కార్యక్రమాల్లో ఛైర్మన్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పేద కుటుంబా లు పెళ్ళి ఖర్చుల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇలాంటి వారికి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వివాహాలు జరిపించడా నికి టీటీడీ దేశవ్యాప్తంగా ముఖ్య పట్టణాల్లో కళ్యాణమస్తు ( సామూ హిక వివాహాలు) నిర్వహించనుంద న్నారు. మంచి ముహూర్తం నిర్ణ యించి త్వరలోనే ఈ కార్యక్రమం ప్రారంభిస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. వివాహాలు చేసుకునే జంటకు పట్టు వస్త్రాలు, మంగళ సూత్రాలు ఇవ్వడంతో పాటు వివాహ విందు భోజనం కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా కార్తీక మాసంలో ప్రారంభించిన గుడికో గోమాత కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లో అమలు జరుగుతోం దన్నారు. శనివారం కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి చేతుల మీదుగా తమిళనాడు లో గుడికో గోమాత కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా 8 ఆలయాలకు గోవు, దూడ అందించామన్నారు. వీటి



పోషణ ఆ ఆలయాలే చూసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ఆలయాలు, వేద పాఠశాలలు, మఠాలు, పీఠాలు ముందుకొస్తే గోవు, దూడ అందిస్తామని ఛైర్మన్ చెప్పారు. చెన్నైలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణం గత ఏడాదిలోనే జరగాల్సి ఉందని, కోవిడ్ వల్ల ఆలస్యం అయ్యిందన్నారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ. 6. 85 కోట్లు ఖర్చు అవుతుందని ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేశారన్నారు. ఇందులో టీటీడీ రూ. 5.85 కోట్లు భరిస్తుందన్నారు, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షులు శ్రీ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.కోటి విరాళం అందిస్తారని ఛైర్మన్ చెప్పా రు. సినీనటి కుమారి కాంచనతో పాటు వారి కుటుంబ సభ్యులు విరాళంగా ఇచ్చిన భూమి విలువ రూ.40 కోట్ల దాకా ఉంటుందని ఆయన వివరించారు. వీరి కుటుం బానికి శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి దేవి ఆశీస్సులు లభించా లని ఆయన ప్రార్థించారు. రెండేళ్ల లో ఆలయ నిర్మాణం పూర్తి చేయాల ని నిర్ణయించినప్పటికీ, ఏడాదిన్న రలోగా పూర్తి చేసే లక్ష్యం తో పని చేస్తామన్నారు. హిందూ ధర్మ ప్రచా రంలో భాగంగా జమ్మూ, ముంబై లో శ్రీవారి ఆలయాలు నిర్మించబో తున్నామన్నారు. కన్యాకుమారి లోని శ్రీవారి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. చెన్నైలో శ్రీవారి ఆలయ నిర్మా ణానికి తమిళనాడు ప్రభుత్వం ఈసిఆర్ రోడ్, ఓఎంఆర్ రోడ్ లో 10 ఎకరాల భూమి కేటాయించడా నికి అంగీకరించింద న్నారు. టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు రెండు చోట్ల భూమి పరిశీలించి ఆలయ నిర్మాణానికి ఏది అనుకూలమో నిర్ణయించాక ఇతర ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో ఛైర్మన్ తో పాటు టీటీడీ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు, చెన్నై సలహామండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారు దేశంలో పేదరికం పోగొట్టాలి

### కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి

**తిరుమల, ,ఫిబ్రవరి 13, ప్రజాపాలన :** చెన్నై మహానగరం లోని జి ఎన్ చెట్టి స్ట్రీట్ లో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శనివారం ఉదయం శాస్త్రోక్తంగా శంఖుస్థాపన నిర్వహించారు. వేద పండితులు, అర్చకుల వేద మంత్రోచ్చారణ మధ్య కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. టి. నగర్ లోని జి ఎన్ చెట్టి వీధిలో సినీనటి కాంచన, వి గిరిజా పాండే, కెపి పాండే, . పి.రవి భూషణ శర్మ రూ. 40 కోట్ల విలువ చేసే 34 సెంట్ల ( 6 గ్రౌండ్లు) భూమి టీటీడీకి దానంగా ఇచ్చారు. దాతల కోరిక మేరకు టీటీడీ ఇక్కడ శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేసింది. ఇందులోభాగంగా ఈ నెల 10 వ తేదీ విశ్వక్షేనారాధన, అంకురార్పణ నిర్వహించారు. 11, 12వ తేదీల్లో పంచసూక్త హోమం జరిపారు. శనివారం ఉదయం శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి ఆలయ నిర్మాణానికి వేద మంత్రాల నడుమ నవధాన్యాలు వేసి శంఖుస్థాపన చేశారు. అనంతరం పంచసూక్త హోమం పూర్ణాహుతిలో పాల్గొని, ఆలయ శంఖుస్థాపనకు సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు కంచి పీఠాధిపతి ఇదే ప్రాంగణంలో టీటీడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గుడికో గోమాత కార్యక్రమాన్ని తమిళనాడులో ప్రారంభించారు. 8 గోవులు, 8 దూడలకు పూజలు చేసి, నూతన వస్త్ర ధారణ, హారతులు ఇచ్చి తమిళనాడు లోని 8 ఆలయాలకు గోవు, దూడలను అందించారు. టీటీడీ పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టీటీడీ ఈవో డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి దంపతులు, టీటీడీ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు, స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి, డాక్టర్ ముప్పవరపు నిశ్చిత, కుమారగురు, గోవిందహరి, భూమి దాతలు కాంచన వి.గిరిజా పాండే, కె పి పాండే టీటీడీ సివి ఎస్వో గోపీనాథ్ జెట్టి, చీఫ్ ఇంజినీర్ రమేష్ రెడ్డి, ఎస్ఈ లు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తో పాటు స్థానిక సలహామండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డిపై దాడి చెయ్యటం హేయమైన చర్య

### కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్




**నరసరావుపేట. ప్రజాపాలన :** వేంపల్లె లో కాంగ్రెస్ నేత తులసి రెడ్డి పై దాడి హేయమైన చర్య అని నరసరావుపేట డీసీసీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ వ్యాఖ్యానించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ కడప జిల్లా వేంపల్లె మేజర్ పంచాయతీ నామినేషన్ల కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నామినేషన్ వేసేందుకు వెళ్లిన వల్లేపు రవి కుమార్ అనే నాయకుడుని వైకాపా నేతలు నామినేషన్ల కేంద్రం వద్ద అడ్డుకున్నారు. ఆ విషయం తెలిసి ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తులసిరెడ్డి అతన్ని తన వెంట తీసుకొని తిరిగి నామినేషన్ల కేంద్రం వద్దకు వెళ్లారు అక్కడ వైకాపా శ్రేణులు వారిని అడ్డుకొని ఆందోళన చేయడం హేయమైన చర్య అని, మన దేశంలో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థని తప్పు దారి పట్టిస్తూ వైకాపా నేతలు నియంతృత్వ ధోరణితో వ్యవహరించడం సరికాదని ఇది చాలా హేయమైన చర్యగా ఆయన ఖండించారు. స్వేచ్ఛతో కూడిన ప్రజాస్వామ్యాన్ని కోరేవారు దీన్ని తప్పకుండా ఖండిస్తారు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమములో కృష్ణా,నాగేంద్ర,ఆర్. శ్రీనివాసరావు,రమేష్.కొండలు, ఇమ్మను ఏలు,తదితరులు పాల్గొన్నారు.

## 4 వందల ఓట్లు మెజారిటీతో సర్పంచ్ పదవి దక్కించుకోవడమే లక్ష్యం

### గొల్ల కందుకూరు వైకాపా నాయకులు

**నెల్లూరు, ఫిబ్రవరి 13 (ప్రజాపాలన) :** 4వందల ఓట్లు మెజారిటీతో గొల్ల కందుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి దక్కించుకోవడమే తమ లక్ష్యమని స్థానిక వైకాపా నాయకులు పేర్కొన్నారు. గొల్ల కందుకూరు గ్రామం లో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు గ్రామీణ నియోజవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు, గ్రామ ప్రజల ఆశీస్సులతో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేయడం జరుగుతుందన్నారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నుండి నేటి వరకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారధ్యంలో గ్రామాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించడం జరుగుతుంది అన్నారు.

ఇప్పటి వరకు గ్రామంలో త్రాగునీరు, సాగునీరు, విద్య, వ్యవసాయం, ఆరోగ్య తదితర మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి తనవంతు కృషి చేయడం జరిగింద న్నారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా బెల్లంకొండ దొరసానమ్మ ఎమ్మెల్యే ప్రతిపాదించడం సంతోష కర విషయం అన్నారు. గ్రామ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం సేవలందించగలిగిన బెల్లంకొండ పెంచల నారాయణ కుటుంబ సభ్యులతో పాటు, గ్రామ వైకాపా ఇన్చార్జి దయాకర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు సారధ్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అందరూ ఐక్యతగా కలిసి పంచాయతీ ఎన్నికలలో బెల్లంకొండ దొరసానమ్మ అత్యధిక మెజారిటీతో విజయం సాధిం చుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

గ్రామంలోని 10 వార్డులలో 5 వార్డులు వైకాపా సొంతంగా , మిగిలిన 5వార్డులో కూడా వైకాపా విజయం సాధిం చేందుకు సమిష్టిగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బెల్లంకొండ దొరసా నమ్మ భర్త పెంచల నారాయణ మాట్లాడుతూ గ్రామానికి ఇప్పటి వరకు చేకూరిన అభివృద్ధితో పాటు, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు ముఖ్య ప్రణాళిక చేసుకోవడం జరుగుతుం దని తెలిపారు. గ్రామంలోని అన్ని వీధులలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో నిర్మించుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్లపాలెం సొసైటీ ఛైర్మన్ భయ్యా రెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్, గ్రామ వైకాపా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, గుంజి బాబురావు, బి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలపరిచిన తలారి రాజేశ్వరిని గెలిపించాలి

### చేజర్ల వెంకటేశ్వర రెడ్డి

**కోవూరు ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** ఈనెల 21 వ తేదీ జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వేగురు గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మద్దతుతో పోటీచేస్తున్న తలారి రాజేశ్వరి ని గెలిపించాలని కోరుతూ మాజీ జడ్పీటీసీ సభ్యులు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి శనివారం వేగురు గ్రామములో ప్రచారం నిర్వహించడము జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేగురు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడము జరిగిందని చెప్పారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన తలారి రాజేశ్వరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వృద్ధులకు,వితంతువులకు పింఛన్లు రూ 3 వేళకు పెంచుతానని చెప్పి, కేవలం రూ. 250 మాత్రమే పెంచి మోసం చేశారని ధ్వజమెత్తారు. వైకాపా ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని,గతములో ఒక కుటుంబానికి రూ 5 వేలు ఖర్చు అవుతుంటే, నేడు రూ. 10 వేలు ఖర్చు అవుతుందని ,దీని వలన పేద,మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వివరించారు .గత తెలుగుదేశం హయాంలో రాష్ట్రములోని అన్ని గ్రామాలలో సివెంట్ రోడ్లు వేయటం తో పాటు,గ్రామాలలో ఎల్ ఈ డి బల్బులు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబానికి మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వటం జరిగిందన్నారు. రాష్ట్రములో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో అభివృది కుంటుపడిందన్నారు . గ్రామాలు అభివృద్ధి జరగాలంటే రానున్న పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దారా విజయబాబు,కుంకాల జనార్ధన్, గొట్టిగుండాల సతీష్,పసుపులేటి శ్రీనివాసులు, వండి టి సుబ్బయ్య,మదన్,బాబు తో పాటు సర్పంచి అభ్యర్థి గా పోటీ చేస్తున్న తలారి రాజేశ్వరి తో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిస్తున్న సచివాలయం వాలంటీర్

నెల్లూరు ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే నెల్లూరు గ్రామీణ నియోజవర్గ పరిధిలోని సౌత్ మోపూరు సచివాలయం వాలంటీర్ గుంజి రవి స్థానిక వైకాపా అభ్యర్థి విజయం కోరుతూ అతని వెంట వైకాపా కండువా తో ప్రచారం చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈ క్రమంలో రవి వైకాపా బలపరిచిన అభ్యర్థి కి ఓట్లు ఇస్తేనే ప్రభుత్వం నుండి వస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుకునే అవకాశం ఉంటుందని తనదైన శైలిలో ప్రజలకు చెబుతూ ప్రచారం చేస్తున్నారు. అప్పుడు ఒక రకంగా చెప్పాలంటే ఇతను ఓటర్లను ఒత్తిడి చేస్తూ వైకాపా అభ్యర్థి కి తప్పకుండా ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ నట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు ఒకవైపు వివిధ ధర్నా లలోనూ, రాజకీయ రంగాల వైపు ప్రత్యేకత చెబుతున్న వారిని తీసి వేస్తున్నట్లు తెలుస్తుంది. అయినప్పటికీ రవి లాంటి వాలంటీర్లు ఇటువంటి ఏమీ పట్టనట్లుగా, వైకాపాకు ఏజెంట్ గా వ్యవహరిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థి విషయంలో తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు అధికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై అధికారులు చొరవ తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

**ఆదివారం 14 ఫిబ్రవరి 2021**

# సమైక్య శంఖారావం..

విశాఖ ఉక్కు విదేశీ, స్వదేశీ కార్పొరేట్ రాబందుల పాలు గాకుండా రక్షించుకునేందుకు కార్మిక సంఘాలన్నీ ఏకమై ఒక పోరాట కమిటీని ఏర్పాటు చేయడం శుభపరిణామం. గతంలో 1998-2000 మధ్యకాలంలో విశాఖ ఉక్కును కబళించడానికి జరిగిన కుట్రను సైతం ఇటువంటి కార్మిక ఐక్యవేదిక ఆధ్వర్యంలోనే జయప్రదంగా తిప్పికొట్టిన సంగతి మనం గుర్తు చేసుకుంటే ఈసారి కూడా ఐక్య కార్మిక పోరాటం విజయం సాధించడం తథ్యం అన్న విశ్వాసం కలుగుతుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలు రెండింటిలోనూ ప్రజానీకం విశాఖ ఉక్కును అమ్మివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై భగ్గుమంటున్నారు. ఈ నిర్ణయాన్ని ప్రతిఘటిస్తున్న కార్మికులకు తెలుగు ప్రజానీకం అండదండలున్నాయి.

విశాఖలో ఉక్కు కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించగానే, దానికి ప్రజల నుండి వచ్చిన అపూర్వ సానుకూల స్పందన చూసి రాజకీయ పార్టీలన్నీ ఒక్కొక్కటిగా కేంద్ర నిర్ణయాన్ని తప్పుబడుతూ ప్రకటనలు చేశాయి. వామపక్షాలు ఉక్కు పరిరక్షణ విషయంలో ఆదినుండీ ఒకే విధమైన నిబద్ధతతో వ్యవహరిస్తున్నాయి కనుక కార్మిక ఉద్యమానికి తమ మద్దతును తెలియజేయడంలో కూడా ముందే ఉన్నాయి. ఇక తెలుగుదేశం, వైఎస్ఆర్ సిపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల మనోభావాలను గమనించి ఉక్కు ప్రైవేటీకరణను తామూ వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించాయి. ముఖ్యమంత్రి లేఖ కూడా రాశారు.

కేంద్రంలో అధికారం చలాయిస్తున్న బిజెపి కి చెందిన రాష్ట్ర నేతలు సైతం ఉక్కు అమ్మకం కూడదని ప్రకటించడం ఆ పార్టీ రెండు నాలుకల ధోరణికి, నయవంచనకు మరో ఉదాహరణగా నిలుస్తుంది. ఇదేదో యథాలాపంగా తీసుకున్న నిర్ణయం అయినట్టు, తాము కేంద్రం దృష్టికి తీసుకుపోతే ఆ నిర్ణయాన్ని మోడీ సర్కారు మార్చుకుంటుందన్నట్టు రాష్ట్ర బిజెపి నేతలు మాట్లాడడం పచ్చి మోసం. జనసేనాని పవన్ కల్యాణ్ 'మేం చెప్పేది చెప్పేశాం, ఇక అంతా కేంద్ర బిజెపి దయ' అని చేతులెత్తేశారు. గాజువాకలో తమ హామీలను గాలికొదిలేశారు.

విశాఖ ఉక్కును ఎలాగైనా కబళించాలని అంతర్జాతీయ ఉక్కు అనకొండ 'పోస్కో' కొన్నేళ్ళుగా చేస్తున్న ప్రయత్నాల వైనం కేంద్ర మంత్రి పార్లమెంటులో ఈ నెల పదవ తేదీన ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంతో వెల్లడైంది. తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నప్పుడే దీనిపై కదలిక మొదలైంది. 2019, 2020 సంవత్సరాలలో వేగం పుంజుకుంది. ఎంవోయూ కూడా కుదిరింది. ఈ విషయం మీద రాష్ట్ర ప్రభుత్వాన్ని పోస్కో ప్రతినిధులు నాలుగుసార్లు కలిసి సంప్రదింపులు జరిపారు. అంటే విశాఖ ఉక్కుపై సాగుతున్న కుట్ర గురించిన సమాచారం వైసిపి, టిడిపి నేతలకు తెలుసు. మరి ఈ విషయంలో ఆ పార్టీలు ఎటువంటి వైఖరి తీసుకున్నాయన్న విషయాన్ని ఆ పార్టీల నేతలు ఇప్పటికైనా బహిర్గతం చేయాలి. అదేవిధంగా విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించే విషయంలో డిమాండు ఎప్పటి నుంచో ఉన్నా, ఆ గనుల సాధనకు కృషి చేస్తామని వివిధ ఎన్నికల సందర్భంలో అటు టిడిపి, ఇటు వైసిపి హామీలు ఇచ్చినా, ఆ విషయమై తాము చేసిన కృషి ఏమిటో ఇప్పుడైనా కార్మికులకు, ప్రజానీకానికి తెలియజేయాలి. తాము ఉక్కు పరిరక్షణకు నిజాయితీగా, నిబద్ధతతో నిలబడుతున్నామని అప్పుడే ఆ పార్టీలు చెప్పుకోగలుగుతాయి.

ఇదేదో కార్మికుల సమస్య అని భావించి ఇతర తరగతుల ప్రజానీకం కేవలం మద్దతు తెలపడానికే పరిమితం అయిపోతే చాలదు. ప్రజలు పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న ఉక్కు పరిశ్రమ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి మాత్రమే గాక వివిధ రూపాలలో ఆ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతోంది. రాష్ట్రానికి ఒక ఆదాయ వనరుగా ఉంది. వందలాది అనుబంధ పరిశ్రమలు దీనిపై ఆధారపడి వున్నాయి. వ్యాపారాలు, విద్యా, వైద్య రంగాలు, రియల్ ఎస్టేట్, సేవారంగం విశాఖ ఉక్కు కారణంగా చాలా అభివృద్ధి చెందాయి. సామాజిక న్యాయానికి ప్రభుత్వ రంగ విశాఖ ఉక్కు ఒక ఆధారంగా ఉంది. ఇటువంటి మరొక పరిశ్రమ తమ ప్రాంతానికీ రావాలని రాయలసీమ ప్రజానీకం బలంగా కోరుకోవడం వెనుక కారణం ఇదే. అదనంగా పరిశ్రమ అడిగితే, ఉన్నదానినే ఊడగొడుతున్న బిజెపి ప్రభుత్వ దుర్మార్గపు నిర్ణయాన్ని తిప్పికొట్టాలంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తరగతుల ప్రజానీకమూ పోరాటాన్ని నడిపిస్తున్న ఐక్య కార్మిక వేదికకు అండగా నిలవాలి. అప్పుడే మన రాష్ట్ర అభివృద్ధీ, మన ఆత్మగౌరవం, తెలుగుజాతిగా మన అస్థిత్వం మనగలుగుతాయి.

# షర్మిలకు పోటీగా బ్రహ్మణి



తర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ఎంతసేపూ ఒకరిని అనుసరించడమే చేస్తారు అన్న టాక్ అయితే ఉంది. ఆయన సొంతంగా ఆలోచన చేసి తన మార్క్ ని గట్టిగా చాటుకోవడం కంటే నలిగిపోయిన అలవాటు పడిన రాజకీయం చేయడం ద్వారా సేఫ్ జోన్ లో ఉండాలనుకుంటారు. ఇపుడు కూడా ఆయన అదే చేయబోతున్నారు. తెలంగాణా రాజకీయాలో వైఎస్సార్ లెగసీ ఏదో విధంగా ప్రవేశిస్తోంది. షర్మిల రూపంలో తెలంగాణాలో జెండా పాతడానికి వైఎస్సార్ ఫ్యామిలీ చూస్తోంది అన్న టాక్ అయితే ఉంది. దాంతో చంద్రబాబు పార్టీలోనూ దీని మీద అతి పెద్ద చర్చ సాగుతోందిట. తొమ్మిదేళ్ళు ఉమ్మడి ఏపీని ఏలిన చంద్రబాబు హైదరాబాద్ కే తన పాలనలో పెద్ద పీట వేశారు. హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధికి బాబు చేసిన కృషిని కూడా ఎవరూ మరచిపోలేరు. ఇక చంద్రబాబు మార్క్ విజన్ సైబరాబాద్ సిటీ రూపంలో ఎప్పటికీ కళ్ల ముందు ఉంటుంది. మరో వైపు చూసుకుంటే తెలంగాణాలో టీడీపీకి ప్రాణం ఇచ్చే క్యాడర్ కూడా ఉంది. ఇలా ఎన్ని బలాలు ఉన్నా కూడా చంద్రబాబు మాత్రం అక్కడ పార్టీని అర్ధాంతరంగా వదిలిపెట్టేశారు. ఏపీ మీదనే తండ్రీ కొడుకులు దృష్టి పెట్టి పోరాడుతున్నారు. ఇపుడు మాత్రం షర్మిల రాజకీయం టీడీపీలో కూడా కలకలం రేపుతోందిట. చంద్రబాబు కోడలు, నందమూరి బాలక్రిష్ణ కుమార్తె నారా బ్రాహ్మణిని తెలంగాణా రాజకీయాల్లోకి ప్రవేశపెట్టాలని బాబు మీద వత్తిడి పెరుగుతోంది అంటున్నారు. ఇక షర్మిల పార్టీ పెట్టడాన్ని తెలంగాణావాదులు వ్యతిరేకిస్తున్నా ఆ సౌండ్ పెద్దగా లేదు. ఎందుకంటే తెలంగాణా వచ్చేసి ఏడేళ్లు దాటిపోయాయి. ఇపుడు సుపరిపాలన మీదనే చర్చ బాగా ఉంది. అంటే ఉమ్మడి ఏపీ నాటి వాతావరణం మళ్లీ కనిపిస్తోంది. దాంతో ఆంధ్రా మూలాలు ఉన్న షర్మిల పార్టీ అంటే దాన్ని కూడా రాజకీయంగానే ఎదుర్కోవాలనే అంతా చూస్తున్నారు. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు బ్రాహ్మణిని కూడా తీసుకువస్తే రాణిస్తారు అన్న అభిప్రాయానికి వస్తున్నట్లుగా చెబుతున్నారు. హైదరాబాద్ లోనే పుట్టి పెరిగి మహిళా పారిశ్రామికవేత్తగా ఉంటున్న బ్రాహ్మణి అయితే అటు నారా, ఇటు నందమూరి వారి వారధిగా ఫోకస్ అవుతారని కూడా అంచనా వేస్తున్నారుట. తెలంగాణాలో టీయారెస్ అధికారంలో ఉంది. బీజేపీ పవర్ మీద గురి పెట్టి ఉంది. మరో వైపు కాంగ్రెస్ విపక్షంగా ఉంది. ఈ పరిస్థితుల్లో షర్మిల కొత్త పార్టీ వస్తే సహజంగా ఇపుడు ఉన్న పార్టీలకు గట్టి దెబ్బ తగులుతుంది. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున క్యాడర్ లీడర్ మళ్ళుతుంది అంటున్నారు. ఇక టీడీపీకి సరైన లీడర్ షిప్ ఇవ్వకపోతే వారు కూడా షర్మిల వైపు జారుకుంటారు అన్న భయం పసుపు పార్టీ పెద్దలలో ఉందిట. అందుకే తెలంగాణాలో టీడీపీ అస్థిత్వం కాపాడుకోవడంతో పాటు మారుతున్న రాజకీయాలకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తే మళ్ళీ టీడీపీ పుంజుకుంటుంది అన్న ఆలోచన అయితే చంద్రబాబుకు ఉందని అంటున్నారు. అంటే షర్మిలకు పోటీగా బ్రాహ్మణి వస్తే మాత్రం బిగ్ ఫైట్ కి వేదికగా తెలంగాణా అవుతుంది అని చెప్పాలి.



కవిత వ్రాయడానికి కవే కానక్కరలేదు...
మనసుకు నచ్చిన పదాల అల్లిక చాలు.
మనసు కవులు/ కవయిత్రులు మీ మనసుకు తట్టిన ఆలోచనలను కవితగా మలచి పంపించండి.
February15 వరకూ "ప్రజాపాలన పత్రిక" మనసు కవితలను ప్రచురిస్తుంది. ఈ రోజు 7pm లోపు వచ్చేవి రేపటికి ప్రచురణ.
The Best One is Rewarded.
Send to sandhya.n.ipr@gmail.com


# ఆందోళన్‌జీవీ, జయోస్తు

పాలనావృక్షానికి ప్రగతిసుమాలు విరబూసిన రోజులవి. సంస్థానాల మాజీ పాలకులకు రాజభరణాల చెల్లింపును 1970లో ఇంరాగాంధీ ప్రభుత్వం ఉపసంహరించుకుం. ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిన రోజున మరో యువ న్యాయవా, నేను తమిళనాడులో యువజన కాంగ్రెస్‌లో చేరాం. సర్వోన్నత న్యాయస్థానం తీర్పుకు వ్యతిరేకంగా చెన్నైలోని థామస్ మన్రో విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ నిర్వహించిన నిరసన ప్రదర్శనలో పాల్గొనడం ద్వారా మేము ఆ విభాగంలో చేరాం. మమ్ములను అరెస్ట్ చేసి, ఆ తరువాత విడుదల చేశారు. రాజ్యాంగానికి సవరణ చేయడం ద్వారా రాజభరణాలకు అంతిమంగా చెల్లుచీటీ రాశారు. మేము నిర్వహించిన నిరసన ప్రదర్శన (దరిమిలా మా అరెస్ట్) రాజ్యాంగ సవరణకు దారితీసిందని విశ్వసించాం. మా నిరసన సహేతుకం, సమర్థనీయమని రుజువయిం. నినినినిసుప్రీంకోర్టు తీర్పుకు మా నిరసన ఒక అసమ్మతి. దేశవ్యాప్తంగా అటువంటి నిరసన ప్రదర్శనలు వేలసంఖ్యలో జరిగాయి. అంటే సుప్రీంకోర్టు తీర్పుపై ప్రజల్లో న్నాప్రాయం ఎంతగా ఉన్నదో ఆ నిరసనలు స్పష్టం చేశాయి. అయినా మేము కోర్టు,క్కారానికి పాల్పడినట్టు సుప్రీంకోర్టు భావించలేదు. మా మీద ఎలాంటి చర్య తీసుకోలేదు. మమ్ములను జాతివ్యతిరేకులుగా నించినవారు చాలామంది ఉన్నారు. కానీ, ఏ పోలీసు సంస్థా మాపై దేశద్రోహ అభియోగాన్ని మోపలేదు. ఆలోచనాపరుడైన వ్యక్తి మనసు మాత్రమే అసమ్మతి లేదా న్నాప్రాయాన్ని వ్యక్తం చేస్తుం. మహోన్నత న్యాయమూర్తులు మహా అసమ్మతివాదులు. జస్టిస్ ఫ్రాంక్ ఫర్టర్, జస్టిస్ కోకా సుబ్బారావు, జస్టిస్ హెచ్ఆర్ ఖన్నా తతరులు ఇదే కోవకు చెందిన న్యాయమూర్తులు. నినినినిరాజకీయాలు, ప్రజాజీవితంలో అసమ్మతి నిరసనగా వ్యక్తమవుతుం. కొన్ని నిరసనలకు విస్తృతస్థాయిలో మద్దతు లభిస్తుం. అటువంటి నిరసనలు ఆందోళనలుగా పరిణమిస్తాయి. 'ఆందోళనకారులు' అందరూ ఆవేశపూరితంగా వ్యవహరించడం కద్దు. తమ లక్ష్య సాధనకు ఎన్ని కష్టనష్టాలకు గురికావడానికైనా వారు సంసిద్ధంగా ఉంటారు. త్యాగాలు చేయడానికి వెనుకాడరు. క్దొమం స్వార్థపరులు ఉంటారు. చాలా క్దొమం మాత్రమే తమ పోరాట లక్ష్య సాధనకు ఒక స్పష్టమైన వ్యూహాన్ని రూపొందించుకుంటారు. పోరాటవ్యూహం ఉన్నవాడే ఆందోళన్ జీవి. ఐదురోజుల క్రితం రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ అటువంటి పోరాటకారులకు ఆందోళన్‌జీవీస్ అని పేరు పెట్టారు. ఆ తరువాత వారిని తీవ్రంగా దుయ్యబట్టారు. నినినినిఇరవయో శతాబ్ది ప్రథమార్థంలో



ఉత్తమ ఆందోళన్ జీవి నిస్సందేహంగా మన మహాత్ముడే. నీలిమందు రైతుల అవస్థలు, ఉప్పుపన్ను మొదలైన వాటికి వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నిర్వహించారు. ఆ సమస్యలపై పోరాటం ప్రజలను చైతన్యవంతులను చేస్తుందని ఆయన తన అంతఃప్రేరణతో గ్రహించారు. ఆ ఉద్యమాలకు అశేషప్రజల మద్దతు స్థాంచడానికి ఆయన వినూత్న పదసృష్టి చేశారు. సత్యాగ్రహం, క్విట్ ఇండియా అనే పదబంధాల ద్వారా ఆయన యావత్ ప్రజలకు శక్తిమంతమైన సందేశాలను పంపించారు. చిహ్నాల, ప్రతీకల శక్తిలో కూడా ఆయనకు పరిపూర్ణ విశ్వాసమున్న. చేతితో వడికిన ఖాదీ, గుప్పిటలో ఉన్న ఉప్పు మొదలైనవి ఆయన నిర్వహించిన మహా ఉద్యమాలకు చిహ్నాలుగా జాతి మనసులో సుప్రతిష్ఠితమయ్యాయి. స్వాతంత్ర్య పోరాటంలో కొత్త ఆయుధాలను కూడా ఆయన రూపొంంచారు. నిరథక నిరాహార దీక్ష, దండియాత్ర మొదలైనవి అందుకు నిదర్శనాలు. భజన్‌లు, ప్రార్థనలు మొదలైన ఆధ్యాత్మిక కార్యకలాపాలను కూడా ఆయన ఉపయోగించుకున్నారు. స్వాతంత్ర్య పోరాటవ్యూహాలను రూపొంచడానికి ఆయన ఎంతో లోతుగా, విశాల దృష్టితో ఆలోచించారు. నిర్దిష్ట వ్యూహాలతో నిర్వహించిన ఉద్యమాలకు అద్భుతమైన నాయకత్వాన్ని అంంచారు. ఆయన అసలైన ఆందోళన్ జీవి. అలాంటి మహాత్ముడిని మనం సగర్వంగా జాతిపితగా గౌరవించుకుంటున్నాం. జాతుల చరిత్రకు అసమ్మతి ఒక కొత్తరూపు, రీతిని సంతరిస్తుం. కొత్త మతాల ఆవిర్భావానికి అసమ్మతే ఆస్కారం కల్పిస్తుం. నానాదురవస్థల నుంచి కోట్లాది ప్రజలను విముక్తం చేయడంలో అసమ్మతి కీలకపాత్ర వహిస్తుం. జార్ చక్రవర్తిని సింహాసనం నుంచి కూలదోసిన తరువాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా లెనిన్ తిరుగుబాటు చేశాడు. ప్రప్రథమ కమ్యూనిస్టు రాజ్యస్థాపకుడు అయ్యాడు. సిద్ధార్థ గౌతముడు, మార్టిన్ లూథర్, గురు నానక్ తాము పుట్టి పెరిగిన మత వ్యవస్థల పట్ల తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. సంప్రదాయ మతంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు. కొత్త మతాలకు ఆద్యులయ్యారు. బౌద్ధం, ప్రొటెస్టెంట్ క్రైస్తవం, సిక్కుధర్మం పరిఢవిల్లడానికి వారే కారకులు. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ తన కాలంనాటి సామాజిక వ్యవస్థతో తీవ్రంగా విభేంచారు. ఆయన అసమ్మతి ఒక మహోద్యమంగా పరిణమించిం. కోట్లా ఆఫ్రికన్-అమెరికన్లను విముక్తం చేసిం. సమానహక్కులు కల్పించిం. మహనీయుడు అబ్రహం లింకన్ కాలంలో జరిగిన అంతర్యుద్ధం కూడా నల్లజాతి వారికి ఇవ్వలేని సమానత్వాన్ని మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ ఉద్యమం స్థాంచగలిగిం. 'నేను స్వప్నిస్తున్నాను' అంటూ ఆయన చేసిన మహోపన్యాసం అమెరికా అంతరాత్మలో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. నినినినిఇరవయో శత్దా ప్రథమార్థంలో భారతదేశ చరిత్రను మౌలిక మలుపు తిప్పిన మహోద్యమాలు 1920, 1930, 1942 సంవత్సరాలలో జరిగాయి. ఈ మూడు సంవత్సరాలలోనూ స్వాతంత్ర్య సాధనకోసం జాతి మహోన్నతంగా ఉద్యమించిం. ప్రతి ఉద్యమమూ స్వాతంత్ర్యోద్యమాన్ని మరింత ముమ్మరం చేసి, లక్ష్య సాధనకు సన్నిహితం చేసిం. సహాయనిరాకరణోద్యమం (1920) శాసనోల్లంఘన ఉద్యమం (1930)గా పరిణమించి క్విట్ ఇండియా (1942) ఉద్యమంగా చరమస్థాయికి చేరి స్వాతంత్ర్యాన్ని స్థింపచేసిం. ముఖ్యంగా క్విట్ ఇండియా ఉద్యమం బ్రిటిష్ సామ్రాజ్యం వెన్ను విరిచింది. ఆందోళన్‌కు నిజమైన అర్థం 'ఆందోళన' కాదు, 'ఉద్యమం'.

నినినినివలు ఇతరదేశాలలో కూడా ఆందోళనలు ప్రజాఉద్యమాలుగా పరిణమించాయి. వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా 1968లో అమెరికావ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలోనూ తీవ్ర నిరసనలు ప్రజ్వరిల్లాయి వియత్నాంలో అమెరికా సైన్యం చేస్తున్న యుద్ధం విషయమై వాషింగ్టన్ పాలకులు చెబుతున్నవన్నీ అబద్ధాలేనని ఆ నిరసనల్లో రుజువయిం. దక్షిణ వియత్నాం నుంచి అమెరికా సైన్యం అవమానకరంగా నిష్క్రమించిం. సమైక్య వియత్నాం ఆవిర్భవించిం. 1989లో చెకోస్లోవేకియా, రుమేనియాలో మహోధృతంగా ఎగసిన ప్రజానిరసనలు విప్లవాలుగా పరిణమించాయి. దశాబ్దాలుగా అకారం చెలాయించిన నిరంకుశపాలకులను కూల్చివేశాయి. ప్రజాస్వామ్య వ్యవస్థల ఆవిర్భావానికి దోహదం చేశాయి. అయితే 2011లో 'అరబ్ స్ప్రింగ్' పేరిట ఈజిప్ట్‌లో జరిగిన ఉద్యమం లక్ష్య సాధనలో విఫలమయిం. ఈ సఫల, విఫల విప్లవాలు చెబుతున్న సత్యాలు ఏమిటి? మానవులు ఎప్పుడూ మరింత మెరుగైన పరిస్థితులకు ఆరాటపడతారు. మానవ చైతన్యం సదా మార్పును కోరుతుం. ఈ చైతన్యాన్ని, పోరాటస్ఫూర్తిని ఎవరూ అణచివేయలేరు. నినినినిపౌరుల రాజకీయ హక్కులు, పౌరస్వేచ్ఛలు, పత్రికా స్వాతంత్ర్యం మధ్య ఒక ఆసక్తికరమైన సంబంధం ఉం. పౌరహక్కుల రక్షణలో అగ్రస్థానంలో ఉన్న దేశం పత్రికా స్వాతంత్ర్యం విషయంలో కూడా మెరుగైన రికార్డును కలిగి ఉంటుం. దీన్ని బట్టి పౌరుల హక్కులను కాపాడడంలో మీడియాది కీలకపాత్ర అనేది స్పష్టం. పౌరహక్కుల రక్షణ, పత్రికా స్వాతంత్ర్యం విషయంలో ఫిన్లాండ్, పలు యూరోపియన్ దేశాలు ఉత్కృష్ట రికార్డును కలిగి ఉన్నాయి. చైనా అథమస్థానంలో ఉండగా భారత్ మధ్యస్థానంలో ఉన్న. భారత్ రికార్డు మరింతగా మెరుగుపడగలదనే ఆశాభావం అయితే ఉం. అదే సమయంలో అది గజారిపోవచ్చనే భయం కూడా వ్యక్తమవుతోం. ఎడిటర్స్ గిల్డ్ లేదా ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియాను అడగండి. ప్రతి పక్షం రోజులకు ఒకసారి ఒక జర్నలిస్ట్ అరెస్ట్ గురించో లేక ఒక మీడియా సంస్థపై దాడి గురించో అవి ఫిర్యాదు చేస్తుంటాయి. అయితే అంతిమంగా అవి పాలకుల అనుకూల వైఖరినే అవలంబిస్తాయి. నిర్భీతితో వ్యవహరించిన పత్రికాపతులలో చివరి మాన్యుడు రామనాథ్ గోయెంకా. ఆయన ఒక ఆందోళన్ జీవి. వాక్ స్వాతంత్ర్యాన్ని, రచనాస్వేచ్ఛను, భావవ్యక్తీకరణ స్వాతంత్ర్యాన్ని అసమ్మతిని, నిరసనలు, ఆందోళనలు లేదా ఉద్యమాలను అణచివేసేవారిపై ఆందోళన్ జీవులు అంతిమంగా విజయం సాస్తారు.

## సత్తెనపల్లి పట్టణంలో బాగ్స్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్



**సత్తెనపల్లి, ప్రజా పాలన :** నూతన మందిర ప్రతిష్ట ఆరాధన కార్యక్రమానికి హాజరైన సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత డాక్టర్ కోడెల శివ రామ కృష్ణ గారు మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ... అనంతరం ఏసుక్రీస్తు మనందరి ప్రభువు అని ఆయన చూపిన మార్గంలో శాంతి కరుణ దయతో నడుచుకోవాలని డాక్టర్ కోడెల శివరాం కృష్ణ గారు సందేశాన్ని అందించారు ఈ చర్చి కి అన్నదాన కార్యక్రమానికి డాక్టర్ కోడెల శివ రామ కృష్ణ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## కోదండ రామాలయంలో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట, ప్రత్యేక పూజలు



**బాపట్ల, ప్రజాపాలన :**బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలో కోదండ రామాలయంలో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల శివ మాజీ ఎంపీపీ మానం విజేత గ్రామ సర్పంచ్ బోయిన వెంకటేశ్వరమ్మ గ్రామ పార్టీ అధ్యక్షులు కరణం యజ్ఞేశ్వరరావు మాజీ సర్పంచ్ బండి సుబ్బారామయ్య సీనియర్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు పంగులూరి బుజ్జి, చెన్నుపాటి కిషోర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## కారంపూడి పట్టణంలో 16 వార్డు బీజేపీ ఏకగ్రీవం








**కారంపూడి, ప్రజాపాలన :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి మండల కేంద్రమైన కారంపూడి మేజర్ గ్రామ పంచాయితీకి 16వ వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన "జనసేన పార్టీ" బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రామావత్ జాన్ పాల్ నాయక్ ఈరోజు నరసరావుపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు సమక్షంలో ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకున్నారు జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు మాట్లాడుతూ "కేంద్రంలోభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోడీ సారథ్యంలో స్వచ్ఛమైన , అవినీతిరహిత పరిపాలన చూసి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రజలు బీజేపీ మరియు పవన్ కల్యాణ్ సారథ్యంలోని జనసేన కూటమి పట్ల ఆకర్షితులవుతున్నారు" అని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి హనుమంతరావు మండల అధ్యక్షులు గోంట్ల ఖాదర్ బాబు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తోట రంగారావు మాజీ మండల అధ్యక్షులు పువ్వాడ శ్రీనివాస రావు , కజ్జం ఆంజనేయులు జనసేన పార్టీ నాయకులు తెలగనేని లక్ష్మయ్య శిరిగిరి మణికంఠ ,చలువాది సాయి ,ఇండ్ల మల్లిఖార్జునరావు ,సారధి ,కర్ణ వెంకటేశ్వర్లు, అద్దంకి శివ, సైదారావు ,మొండెం శివ నాగేశ్వరరావు ,బండారు కోటేశ్వరరావు ,గామలపాటి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకం



**వేటపాలెం, ప్రజాపాలన:** ఎపి అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన పరుగు పందెంలో చీరాల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి తృతీయ స్థానం వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పరుగు పందెంలో అండర్ 18 విభాగంలో డిప్లొమా ఫైనల్ ఇయర్ విద్యార్థి డి మణికంఠ కాంస్య పతకం, ప్రశంసా పత్రాన్ని సాధించడన్నారు. ఈ పరుగు పందెంలో సుమారు 20 మందితో పోటిపడి తృతీయ స్థానంలో నిలిచాడన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిఈఓ వలివేటి మురళీకృష్ణ విద్యార్థిని అభినందనలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ వేణు బాబు, పిడి కె శ్రీనివాసరావు, కృష్ణబాబు, నాగరాజు, వివిధ విభాగ అధిపతులు పాల్గొని విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ శంకర్ విద్యాలయ భూమి పూజ : చలపతి రావు







**బాపట్ల, ప్రజాపాలన :** 104 సంవత్సరాల చరిత్ర గల శ్రీ శంకర్ విద్యాలయానికి చెందిన స్థలంలో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతి చే భూమి పూజ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి శంకర్ విద్యాలయం సెక్రటరీ చలపతిరావు జాయింట్ సెక్రెటరీ శిఖరం మౌళి సభ్యులు శ్రీనివాస్ శర్మ బాబు నాగేంద్రం ప్రతాప్ మరియు అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో గ్రామస్థుల పాత్ర అభినందనీయం : పోలీస్‌రావు





**బాపట్ల, ప్రజాపాలన :** పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల పాత్ర అభినందనీయమని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంకొల్లు శ్రీనివాసరావు అన్నారు. గత వారం కర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో కొబ్బరి చెట్టు పడి పాఠశాల రేకులు శిథిలమై పోయిన సంఘటన కు స్థానికులైన ఆకుల వెంకటకృష్ణ స్పందించి తమ వంతు సహాయంగా పాఠశాలకు అదనపు తరగతులకు ఉన్నా ఆ గదులకు రేకులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా పోలీస్ రావు మాట్లాడుతూ స్థానికులు దాతలు పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటంలో అభివృద్ధిలో సహకరించాలని కోరా రు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎం ఈ ఓ వెంకట కృష్ణ ను ప్రత్యే కంగా అభినందిస్తూ అందరికీ స్ఫూర్తి దాయకంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం ఇందుమతి బోర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితంగా ఉద్యమిద్దాం.. రాయలసీమ స్వయం పాలనకై పోరాడుదాం





### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్న


**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్ :** రాయలసీమ హకుల సాధనకై స్వయం పాలన కోసము సంఘటితంగా ఉధ్యామిదాం అంటూ రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్న పిలుపునిచ్చారు శనివారం రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ అనుబంధ సంఘం అయిన సీమ విద్యార్థి సంఘం (SVS) నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో రాజన్న మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు ఖచ్చితత్వం లేని నాయకుల పరిపాలనతో పేద విద్యార్థులకు అన్యాయం జరుగుత్తూవుందని వ్యాపోయారు రాయలసీమలో విద్యార్థుల పరిస్థితి చాలా విషమంగా ఉంది కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు అన్యాయం చేస్తూ అపద్దపు బూటకపు మాటలను చెప్పి మబ్బి పెడుతున్నారని తెలిపారు. ఈ విధమైన దుర్భర పరిస్తుల్లో విద్య తో ఉన్నత శిఖరాలను ఎలా చేరుకోగలరని వ్యాపోయారు రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తప్ప పేద విద్యార్థులకు న్యాయం జరగదని ఐక్యంగా ఉద్యమించి రాష్ట్రాన్ని సాదించుకుందాం అని తెలిపారు ఈ స్వాసంతంత్ర దేశంలో పేదలకు న్యాయం జరిగేలా సీమా విద్యార్థి సంఘం పోరాడుతున్నది అన్నారు ఈ కమిటీ గౌరవ అధ్యక్షుడు గా శివ, అధ్యక్షుడు గా సద్దాం, ఉపాధ్యక్షుడు గా సిద్దిక్ కార్యదర్శి గా సద్దాం, సహాయ కార్యదర్శి గ అశోక్,జోతి ,మీడియా కన్వీనర్ ఉషేని సుభాను వీరిని రాయలసీమ కో–ఆర్డినేషన్ అనుబంధ సంఘము అయిన సీమ విద్యార్థి సంఘం గోనెగండ్ల గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో నూతన కమిటీని ఎనుకోడము జరిగింది ఈ కార్యక్రమంలో సీమ విద్యార్థి సంఘం రాష్ట్ర కో కన్వీనర్ నవీన్.రాయలసీమ యువజన వేదిక రాష్ట్ర కన్వీనర్ రామరాజు .రైతాంగ వేదిక అధ్యక్షుడు మహబూబ్ వలి .రాజన్న పాల్గొనడము జరిగింది

## నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు సదస్సు



**చందర్లపాడు, ఫిబ్రవరి 13 ప్రజాపాలన :** చందర్లపాడు మండలం రామన్నపేట గ్రామంలోని యేసుక్రీస్తు ప్రా ర్థనా మందిరము నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు సదస్సు జిల్లా అధ్యక్షులు రెవ. కొండూ రు. హనోకు అధ్యక్షతన జరిగినది. ఈ సదస్సుకు ము ఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జార్జి ముల్లర్ మాట్లాడుతూ ప్రతి నాయకుడు విధేయత వి శ్వసనీయత ప్రదర్శిస్తూ అనేక మంది నాయకులను తయారు చేయాలని, సువార్త వ్యాప్తిని విస్తరింపచే యాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రముఖ న్యా యవాది,వైఎస్ఆర్ సీపీ నాయకులు కన్నెగంటి జీవ రత్నం ఆధ్వర్యంలోలి రామన్నపేట గ్రామ సర్పంచి ఆళ్ల సైదమ్మ, రామయ్యలనునేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నా యకులు,పాస్టర్లు, దైవజనులు ఘనంగా సత్కరించా రు.దళిత చైతన్య వేదిక అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు కన్నెగంటి సజ్జనరావులి మాట్లాడుతూ "గ్రామ సర్పంచిగా దీర్ఘకాలం పని చేసిన కాటంరాజుసేవలను, వారి స్ఫూర్తిని వారి సతీమణి సైదమ్మ ప్రస్తుత గ్రామ సర్పంచిగా కొనసాగిస్తారనిఆశాభావాన్ని వ్యక్తం చే శా రు.ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కోస్ట ల్ రీజియన్ కోఆర్డినేటర్ రెవ.పాల్ శంకర రెడ్డి,జిల్లా అధ్యక్షులు కొండూరు హనోకు,జిల్లా ప్రధాన కార్య ద ర్శి హిజ్కియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు కోట రాం బా బు, చందర్లపాడు మండల గౌరవ అధ్యక్షులు జయం త రావు,అధ్యక్షులు రవికుమార్, కోశాధికారి దేవరా జు, దేవ సహాయం, మాణిక్యరావు, తిమోతి, వైయ స్సార్ సిపి నాయకులు డేవిడ్,రాముడు లక్ష్మీకాంత్, సీమోను తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి ప్రాణాలు తీసుకున్న ప్రేమ జంట



**వేటపాలెం ప్రజాపాలన :** వేటపాలెం మండలంలోని దేశాయిపేట పంచాయతి విఘ్నేశ్వర కాలని దగ్గర ఉన్న రై ల్వే గేటు సమీపంలో శనివారం రెండు మృత దేహాలు కనిపించాయి. స్థానికులు భయాందోళనకు గురియై పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి జీఆర్పి ఎస్ఐ నాగరాజు వచ్చి శవాలను పరిశీలించి అవి స్త్రీ, పురుషుల మృతదేహాలుగా గుర్తించి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెలితే ఈ మృతులు ఇద్దరు వేటపాలెం విగ్నేశ్వర కాలనీకు చెందిన వారని సాయి సతీష్ 19, గొర్రెముచ్చు షకీనా 19 గా నిర్ధారించి, వారిరువురు పరస్పర ప్రేమకు లోనై వారి పెద్దల అంగీకారం దొరకదని ఈ బలవన్మరణానికి పాల్పడి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ఇద్దరు చనిపోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. వీరిద్దరి కుటుంబ సభ్యుల నుంచి సమాచారం పోలీసులు కేసు నమోఫు చేసి, దర్యాప్తు చేపడతామన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం ఆత్మార్పణ మహోత్సవాలు







**కారంపూడి, ప్రజాపాలన :** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం ఆత్మార్పణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి ముందుగా ఉదయం సుప్రభాత సేవ తదుపరి శ్రీ లక్ష్మీ గణపతి హెూమం నవగ్రహ హెూమం సుదర్శన హెూమం శ్రీ మహా లక్ష్మి హెూమం మహా మృత్యుంజయ హెూమము రుద్ర హెూమము వరుణ హెూమము జరిగాయని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రధాన అర్చకులు శ్రీ సాగి శివసంకల్ప మణికంఠ ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ ఈ సంవత్సరము అమ్మవారి ప్రీతిగా శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర హెూమము 183 శ్లోకములకు 183 తామర పుష్పాలతో శ్రీ లలితా హెూమము మహా పూర్ణాహుతి జరిగిందని ఆచరించిన హెూమము ఫలితం ఎన్నో మార్లు దేవతార్చన ఆచరించిన ఫలముతో సమానమని అర్చకులు తెలియజేశారు మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాసరావు కరాలపాటి పెద్ద సుబ్బారావు కొత్త నరసింహారావు కజ్జం పెద్ద ఆంజనేయులు కొల్ల సాంబశివరావు కొమ్మూరు వెంకటరామారావు ఏచూరి హరినాథ్ కొల్ల సాంబశివరావు సూరే వెంకటేశ్వర్లు చలవాది మాధవ్ బవిరి శెట్టి రామారావు చిన్ని వెంకట పూర్ణచంద్రరావు ఆతుకూరు గోపి గుండా గోపి కొత్త బ్రహ్మేశ్వర రావు సూరే సుబ్రహ్మణ్యం ఆత్మకూరు శివరామకృష్ణ కొత్తమాసు వెంకట రామ్మోహన్ రావు ముచ్చర్ల రామకోటేశ్వరరావు చింతా వెంకట వీరాంజనేయులు కొత్త శ్రీనివాసరావు ఆతుకూరి సురేష్ కజం ప్రసాదరావు కానుల శ్రీనివాసరావు సముద్రాల శ్రీనివాసరావు పొట్టుమూర్తి వెంకట పుల్లారావు కరాలపాటి వెంకట సుబ్బారావు కొలిశెట్టి మల్లికార్జునరావు చితిరల వెంకట కోటేశ్వరరావు పోలూరు మహేశ్వరరావు ఆతుకూరి కృష్ణారావు పెరుమాళ్ళ ఆదిశేషు కాసుల మల్లికార్జునరావు కొలిశెట్టి వెంకటేశ్వర్లు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కమిటీ సభ్యులు వాసవి యువజన సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల విచిత్ర పరిస్థితి

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 13 (ప్రజా పాలన) :** పంచాయతీ ఎన్నికల్లో విశాఖ వైసీపీ ఎమ్మెల్యేలకు విచిత్ర పరిస్థితి ఎదురైంది. ఎమ్మెల్యేలు ఒక అభ్యర్థిని బరిలో దించితే..గ్రౌండ్ రియాలిటీ మరోలా ఉందట..రెబల్‌గా నామినేషన్ వేసిన వైసీపీ ద్వితియశ్రేణి నేతలు స్థానిక ఎమ్మెల్యేలకు సవాల్ విసిరారు. అధికారిక అభ్యర్థులను వెనక్కి నెట్టి మరి విజయతీరాలకు చేరారు. ఇప్పుడు గెలిచినోళ్లు.. ఓడినోళ్లు ఇద్దరూ స్వపక్షమే అయినా ఎమ్మెల్యేలకు మాత్రం కొత్త టెన్షన్ పట్టుకుందట. 2019 ఎన్నికల్లో విశాఖ రూరల్ జిల్లాను వైసీపీ స్వీప్ చేసింది. మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు అధికార పార్టీకి క్యూకట్టేశారు. టీడీపీ కంచు కోటను బద్ధలు కొట్టేసినట్టేనని.. ఇక వైసీపీకి సమీప భవిష్యత్‌లో ఎదురేలేదనే అంచనాలు మొదలయ్యాయి. కానీ.. పంచాయతీ ఎన్నికల నాటికి ఆ రంగు తేలిపోయింది. ఎమ్మెల్యేలకు పల్లెపోరు ఫలితాలు పరీక్షగా నిలబడ్డాయి. అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో తొలివిడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. వీటిలో అనకాపల్లి, యలమంచిలి, మాడుగుల, చోడవరం ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో ఫలితాలు అధికారపార్టీ ఎమ్మెల్యేలను ఆఖరి నిమిషం వరకు ఉత్కంఠ కలిగించాయి. తొలివిడత 340 పంచాయతీలకు ఎన్నికలు జరగ్గా.. వీటిలో 41 స్థానాలను వైసీపీ ఏకగ్రీవం చేసుకుంది. మిగిలిన 296చోట్ల టీడీపీ పోటీ ఇచ్చింది. జనసేన, బీజేపీ కొన్ని గ్రామాల్లో వార్డులు.. ఒకచోట సర్పంచ్ గెలుచుకున్నాయి. వీటన్నింటి కంటే షాకింగ్ పరిణామం.. రెబల్స్ బరిలో నిలవడం. స్వయంగా ఎమ్మెల్యేలు బుజ్జగించినా చాలాచోట్ల వెనక్కి తగ్గలేదు. పైగా ఎమ్మెల్యేలు పెట్టిన అభ్యర్థులను ఓడించడానికి భారీగా ఖర్చు పెట్టారు. అనుకున్నది సాధించి గెలిచి చూపించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత అందరూ అధికారపార్టీకి చెందిన వారే. కానీ.. ఎమ్మెల్యేలతో లీడర్లు, కేడర్‌కు మధ్య గ్యాప్ ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా కనపడింది. తొలివిడత ఎన్నికలను ఫేస్ చేసిన నలుగురు శాసనసభ్యుల్లో అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాడుగుల ఎమ్మెల్యే ముత్యాల నాయుడు, యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ఉన్నారు. వీరంతా భవిష్యత్‌లో పొలిటికల్ ప్రమోషన్స్ ఆశిస్తున్న నేతలు. అలాంటి శాసనసభ్యులు పల్లెపోరులో ఇంట గెలిచేందుకు కష్టపడాల్సి వచ్చింది. గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు వర్గాలుగా విడిపోయాయి. సొంత పార్టీలోనే అభ్యర్థుల మధ్య కుమ్ములాటలు కనిపించాయి. ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు.. నియోజవర్గంలో రెబెల్స్ బెడద ఎదుర్కొన్నారు. మునగపాక మండలంలో గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ దాదాపు 20గ్రామాల్లో రెబల్స్‌ను నిలబెట్టి గెలిపించారు. ఇక్కడ ఎమ్మెల్యే మనుషులకు ఓటమి తప్పలేదు. ఇదే సీన్ చోడవరం, అనకాపల్లి, మాడుగుల నియోజకవర్గాల్లోనూ కనిపించింది. అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యేల ప్రయారిటీ మారిపోవడమే ఈ పరిస్థితికి కారణమని పార్టీ వర్గాల వాదన. ఇతర పార్టీల నుంచి తీసుకు వచ్చిన వారిని అందలం ఎక్కించడం.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి పనిచేసిన వారిని పక్కన బెట్టడంతో అసమ్మతి రాజుకుందట.వైసీపీ అధికారంలోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికలివి. సర్కార్ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో బలంగా కనిపిస్తున్నారు. ఈ లెక్కలు చూసిన తర్వాత పల్లెపోరులో ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా మారిపోతాయని అనుకుంటే.. అసమ్మతి జ్వాలలు రేగడం ఆందోళన కలిగిస్తోందట.



# రిటైరన తర్వాత లైమ్ లైట్‌లోకి నిమ్మగడ్డ



**విజయవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఇపుడు ఏపీ రాజకీయాల్లో బాగా పాపులర్ అవుతున్నారు. ఆ మాటకు వస్తే ఆయన పేరు పొరుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీలోనూ గట్టిగానే వినిపిస్తోంది. మరి కేవలం ఏడాది వ్యవధిలో ఇంతలా వచ్చిన పేరుని ఆయన రేపటి రోజున దానిని వాడుకోకుండా ఉంటారా అన్న చర్చ అయితే వస్తోంది. ఏపీలో రాజకీయ పరిస్థితులు అందరికీ తెలుసు. నిమ్మగడ్డని వైసీపీ సర్కార్ గట్టిగా వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో టీడీపీ నేతలు ఆయన్ని హీరోగా కీర్తిస్తున్నారు. మరి నిమ్మగడ్డ రిటైర్ అయ్యాక కేవలం ఇంట్లోనే కూర్చుంటారా? అంటే సందేహమే అంటున్నారు.తెలుగుదేశం పార్టీకి అధికారులనే కాదు, ఎవరైనైనా వాడుకోవడం అలవాటే. జగన్ మీద సీబీఐ కేసులను విచారించిన నాటి జేడీ లక్ష్మీనారాయణకు ఊరూ వాడా పెద్ద పెద్ద కటౌట్లు పెట్టి మరీ తనకు అనుకూలంగా టీడీపీ వాడుకుంది. 2014 ఎన్నికలకు ముందు జేడీ పేరిట టీడీపీ చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఒక వర్గం ఓటర్లు, తటస్థులు, మధ్య తరగతి వర్గాల ఓట్లను కూడా ఆ విధంగా టీడీపీ ప్రభావితం చేసి 2014లో అధి కారం సంపాదించుకుంది. ఇక సమైక్యాంధ్రా ఉంద్యమ సారధిగా ఉద్యోగుల తరఫున నాయకత్వం వహించిన అశోక్ బాబుని కూడా తమ వైపునకు తిప్పుకుని టీడీపీ ఆ వర్గాన్ని లాగేసింది. బాగా లాభపడింది.ఇపుడు చూస్తే ఒక ఎన్నికల అధికారిగా ఉన్న నిమ్మగడ్డ రమేష్ కుమార్ కి గట్టి మద్దతు ఇస్తూ టీడీపీ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు, ఆయన ఉంటేనే ఏపీలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడు అంటున్నారు. మరి 2018లో ఆయనే కదా ఎన్నికల అధికారిగా ఉన్నారు. ఆయన నాయకత్వాన నాడు ఎన్నికలకు ఎందుకు టీడీపీ వెళ్ళలేదో అచ్చెన్న చెబుతారా అంటే జవాబు ఉండదు, ఇపుడు మాత్రం ఆనే కావాలి అంటున్నారు. ఆ విధంగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ పరపతిని బాగా పెంచుతున్న టీడీపీ ఉద్దేశ్యాలు చాలానే ఉన్నాయని అంటున్నారు.ఒకటి మాత్రం నిజం. నిమ్మగడ్డ రమేష్ కుమార్ మార్చిలో పదవీ విరమణ చేశాక కామ్ గా తన ఇంటికి పరిమితం అవుతారని ఎవరైనా అనుకుంటే పొరపడినట్లే అంటున్నారు. ఆయన మళ్లీ లైమ్ లైట్‌లో ఉండేందుకు ప్రయత్నిస్తారని, దానికి ప్రాతిపదిక కూడా సిద్ధంగా ఉందని అంటున్నారు. ఇక నిమ్మగడ్డ విషయంలో వైసీపీ ప్రత్యేకించి జగన్ వ్యతిరేకించడం కూడా మరో వర్గానికి అనుకూలమే అవుతుంది అంటున్నారు. మరి నిమ్మగడ్డ రమేష్ కుమార్ చివరి ఏడాదిలో దూకుడు ప్రదర్శించి రాష్ట్ర ఎన్నికల అధికారి పాత్రను అమాంతం పెంచేశారు అంటున్నారు. ఆయన భవిష్యత్తు అడుగులు ఎలా ఉంటాయన్నది మాత్రం ఇపుడు ఆసక్తికరమైన చర్చగానే ఉంది.

# శశికళ రాకతో రాజకీయ మార్పులు



**చెన్నై, ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** శశికళ రాష్ట్రంలోకి అడుగుపెట్టి ఒకరోజు గడిచిందో లేదో అప్పుడే అన్నాడీఎంకే ప్రభుత్వం చిన్నమ్మకు షాక్ ఇచ్చింది. ఆమెకు సంబంధించిన ఆస్తులను జప్తు చేస్తూ పళనిస్వామి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే శశికళ బీజేపీతో అంతర్గత ఒప్పందం కారణంగానే జైలు నుంచి విడుదలయ్యారనే ఊహాగానాలు కూడా బాగానే వినిపిస్తున్నాయి. బీజేపీ డైరక్షన్లోనే శశికళ అడుగులు వేస్తారనే విశ్లేషణలు ఉన్నాయి. అసలు శశికళ గురించి బీజేపీ మనసులో ఏముందిబీజేపీ కావాలనుకుంటే శశికళను పార్టీలోకి తీసుకునేలా అన్నాడీఎంకేకు డైరక్షన్ ఇస్తుందని కూడా అంటున్నారు. అయితే బీజేపీ మనసులో అసలేముందనే విషయంపై మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. ఇదిలా ఉంటే శశికళకు రజనీకాంత్ చేసిన ఫోన్ కాల్ కూడా కలకలం రేపుతోంది. సూపర్ స్టార్ శశికళకు ఎందుకు ఫోన్ చేశారనే విషయంపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. రజనీ తనంతట తానుగా ఫోన్ చేశారా, బీజేపీ చేయమంటేనే చేశారా, నిజంగా ఆరోగ్యం గురించి వాకబు చేయడానికే ఫోన్ చేశారా.. ఆ పేరుతో రాజకీయాలు మాట్లాడారా అనే విషయాలపై భిన్నాభిప్రాయాలున్నాయి.జయ మరణం తర్వాత ఓ దశలో అన్నాడీఎంకే ప్రభుత్వం కూలిపోతుందనే ప్రచారం జరిగింది. పన్నీర్ సెల్వం తిరుగుబాటు చేయడంతో, ఆయనకు బీజేపీ మద్దతు ప్రకటించడంతో.. స్టాలిన్ ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారు. అయితే రిసార్ట్ పాలిటిక్స్ చేసిన శశికళ.. ఎమ్మెల్యేల్ని కాపాడుకున్నారు. కానీ శశికళకు జైలుకు వెళ్లాల్సి రావడంతో.. పళనిస్వామిని సీఎంగా ఆమే ప్రతిపాదించారు. ఎమ్మెల్యేలు కూడా సమర్థించారు. అయితే శశికళ జైలుకు వెళ్లాక.. బీజేపీ ఎంట్రీతో సీన్ మారిపోయింది. ఢిల్లీ పెద్దల జోక్యంతో.. పన్నీర్ సెల్వం, పళనిస్వామి మధ్య రాజీ కుదిరి.. అంతా సజావుగా నడిచింది. కానీ ఇప్పుడు శశికళ జైలు నుంచి విడుదల కావడంతో.. అన్నాడీఎంకేలో మళ్లీ చీలిక వస్తుందా అనే సందేహాలు వస్తున్నాయి.ఇప్పటికైతే బీజేపీ శశికళ గురించి ఏం మాట్లాడటం లేదు. తమ పొత్తు అన్నాడీంకేతోనే అని స్పష్టం చేసింది. ఇక భవిష్యత్తులో ఏం జరుగుతుందనేది ఎవరూ చెప్పలేని పరిస్థితి ఉంది. అసలు తమిళ ప్రజలపై శశికళ ఎంత ప్రభావం చూపగలరనేది కూడా కీలకమైన ప్రశ్నే. జయలలితను తమిళ ప్రజలు అమ్మగా అభిమానించారు. కానీ శశికళకు ఎప్పుడూ నేరుగా ప్రజలతో సంబంధాల్లేవు. ఆమె ఎప్పుడూ బహిరంగ సభలో మాట్లాడింది కూడా లేదు. శశికళ జనాకర్షణ ఉన్న నేత కాదని, ఆమె ఏమాత్రం ప్రజల్ని ఆకర్షించలేరనే వాదన లేకపోలేదు.అటు కమల్ హాసన్ విషయంలో కూడా బీజేపీ వ్యాఖ్యలు ఆసక్తి కలిగిస్తున్నాయి. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఎవరూ ఉండరనే కామెంట్లపై చర్చ జరుగుతోంది. ఒకవేళ శశికళ నిజంగా అన్నాడీఎంకేను చీల్చినా.. అది ప్రత్యర్థి డీఎంకేకు లాభమౌతుందనే వాదన కూడా ఉంది. గతంలో పళని, పన్నీర్ వర్గాల మధ్య రాజీ కుదిర్చిన బీజేపీ.. ఇప్పుడు శశికళ విషయంలో ఎలాంటి వైఖరి తీసుకుంటుందో చూడాలి.

# అప్పకు వ్యతిరేకంగా కూటమి

**బెంగళూర్, ఫిబ్రవరి 13, (ప్రజా పాలన) :** కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్పపై అసమ్మతి కొనసాగుతూనే ఉంది. మంత్రి పదవులురాని వారంతా మళ్లీ ఒక్కటవుతున్నారు. యడ్యూరప్ప ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి అసమ్మతి ఎక్కువగానే కన్పిస్తుంది. అయితే ఎప్పటికప్పుడు వాటిని సర్దుబాటు చేసుకుంటూ ముఖ్యమంత్రి యడ్యూరప్ప తన రాజకీయ చతురతను చాటుకుంటున్నారు. మొన్నటి వరకూ అసంతృప్తి నేతలుగా ఉన్న ఉమేష్ కత్తి, మురుగేశ్ నిరాణిలకు మొన్న జరిగిన మంత్రి వర్గ విస్తరణలో చోటు దక్కడంతో వారు పక్కకు తప్పుకున్నారు.వారిస్థానంలో మరికొందరు అసమ్మతికి నేతృత్వం వహిస్తున్నారు. బీజేపీలో ఉన్న దాదాపు ఇరవై నుంచి ముప్ఫయి మంది ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో కొందరు మంత్రి పదవులు దక్కకపోవడంతో అసమ్మతిని వ్యక్తం చేస్తుండగా మరికొందరు తమ నియోజక వర్గాల అభివృద్ధి విషయంలో పట్టించుకోవడం లేదన్న అసహనంతో ఉన్నారు. ప్రస్తుతం అసమ్మతి నేతలందరికీ మాజీ మంత్రి రేణుకాచార్య,



బసనగౌడ పాటిల్ లు నేతృత్వం వహిస్తున్నారు.మంత్రి వర్గ విస్తరణ జరిపి యడ్యూరప్ప కుదురుకునారనుకునే సమయంలోనే మరోసారి ఆయనకు కుదుపు తప్పేట్లు లేదు. అధిష్టానం ఆశీస్సులతోనే యడ్యూరప్ప తన పదవిని పదిలం చేసుకోగలిగారు. కానీ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికి యడ్యూరప్ప అధిక ప్రాధాన్యత ఇవ్వడం వీరికి రుచించడం లేదు. అందుకే మరోసారి తమ అసమ్మతిని బహిరంగంగానే వ్యక్తం చేసేందుకు బీజేపీ ఎమ్మెల్యేలు రెడీ అవుతున్నారు. అయితే యడ్యూరప్ప ఈ అసమ్మతి నేతలకు బెదిరే అవకాశం లేదంటున్నారు. నిరంతరం అసమ్మతి పైనే తాను దృష్టి పెట్టేకంటే ప్రత్యామ్నాయం ఆలోచించడం మేలన్న యోచనలో యడ్యూరప్ప ఉన్నారు. జనతాదళ్ ఎస్‌ను యడ్యూరప్ప దగ్గరకు తీస్తున్నారు. విధాన పరిషత్ లో అధ్యక్ష స్థానాన్ని జనతాదళ్ ఎస్ కు కేటాయించారు. ఇది అధికార బీజేపీ నేతలకు అస్సలు మింగుడపడటం లేదు. బీజేపీ నేతలు తనపై ఏమాత్రం కాలుదువ్వినా జేడీఎస్ ద్వారా రక్షణ పొందేందుకు యడ్యూరప్ప ఈ రకమైన చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద యడ్యూరప్పపై కర్ణాటక బీజేపీలో అసంతృప్తి కొనసాగుతూనే ఉంది.

# గుడివాడ ప్రశాంతం

**గుడివాడ ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గ పరిధిలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోంది.ఉదయం 6 : 30 నిమిషాల పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలి వస్తున్నారు.ఎన్నికలు జరుగుతున్న 49 గ్రామ పంచాయతీలు, 422 వార్డులలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండే యువకులు, వృద్ధులు సైతం ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు వస్తూ తమ ఓటు హక్కును నియోగించుకున్నారు..ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా నియోజకవర్గ వ్యాప్తంగా పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నా రు. పామర్రు మండలం వడ్లమన్నాడులో ఎన్నికల సరళిని జిల్లా కలెక్టర్ ఏ.యండి. ఇంతియాజ్ పరిశీలించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని,ఉదయం ఎనిమిది గంటలకు 7 శాతం పోలింగ్ నమోదైందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అక్కడక్కడ ఘటనలు?.. మొత్తానికి ప్రశాంతం

**నెల్లూరు ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** నెల్లూరు జిల్లా మలిదిశ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం చిరమన పోలింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పరస్పరం రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి లాఠీలు ఝుళిపించారు. నెల్లూరు జిల్లాలోని ఏఎస్ పేట మండలం మన గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. అక్కడ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన రెండు గ్రూపులు సర్పంచి పదవికి పోటీ పడుతున్నాయి. ఈ క్రమంలో ఓ వర్గానికి చెందిన ఒక వ్యక్తి పదేపదే పోలింగ్ కేంద్రంలో కి వెళ్ళడం రావడం జరుగుతుండగా.. మరో వర్గానికి చెందిన గ్రామ స్థాయి నాయకుడు నరసింహారెడ్డి అడ్డుకున్నారు. దీంతో వారిరువురి మధ్య పోలింగ్ కేంద్రంలోనే తోపులాట ఘర్షణ జరిగింది. ఈ పరిస్థితిని గమనించిన పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇరువర్గాలను చెదరగొట్టారు. గ్రామంలో తీవ్ర ఉద్రిక్త త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించారు.

# చంద్రబాబువి కొత్త నాటకాలు

**కాకినాడ ఫిబ్రవరి 13, (ప్రజా పాలన) :** అంతర్వేది పర్యటన ముగించుకుని విశాఖపట్నం వెలుగుతున్న విశాఖ శారదా పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి కి సర్పవరం జంక్షన్ వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కన్నబాబు, అభిమానులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మంత్రి కన్నబాబు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో 85 శాతం వైసీపీ ప్రభుత్వం విజయం సాధించింది.. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తెలుగు దేశం పార్టీ కీ 30 శాతం పైన వచ్చింది అని చెప్పడం దారుణం. ఎక్కడ పంచాయతీ ఏన్నికల్లో 30 శాతం వచ్చిందో చంద్రబాబు నాయుడు ప్రజలకు చేప్పాలి. చంద్రబాబు కొత్త నాటకానికి తెరలేపారు. నిమ్మగడ్డ .స్థానిక ఏన్నికల్లో ఏమైనా సమస్య ఉందని చేప్పినా పట్టించుకోవడం లేదు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ ఏక్కువ స్థానాల్లో విజయం తధ్యమని అన్నారు. త్వరలో రాబోయే. మున్సిపాలిటీ.. ఏమ్.పి.టి. సి.. ఏన్నికలకు.. వై.సి.పి ప్రభుత్వం సిద్ధము ఉన్నది. అన్ని కులాలకు మాకు సమానా న్యాయం జరిగేలా పని చేస్తుంది.మా ప్రభుత్వం. అతి పురాతన మైన సర్పవరం భవన్నారయణ స్వామి ఆలయంలో నిత్య అన్నదానము అతి త్వరలో ప్రారంభమని అయన అన్నారు. ముఖ్యమంత్రి జగన మోహన రేడ్డి త్వరలో అంతర్వేది ఆలయాన్ని సందర్శించనున్నారని అన్నారు.

# భార్యను కిరాతకంగా గొంతు కోసి చంపిన భర్త

**కడప ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** కడప జిల్లా రైల్వే కోడూరు మండలంలో దారుణం చోటుచేసుకుంది. జగిటి వారి పల్లి గ్రామంలో భార్యను భర్త అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశాడు.బొప్పాయి తోట లో భార్యాభర్తలిద్దరు పని కోసం వెళ్లి హత్యకు గురైన ఉమ్మడి కృష్ణవేణి మృతదేహాన్నీ ఆసుపత్రికి తరలించారు. భర్త ఉమ్మడి సుబ్రహ్మణ్యం అతి కిరాతకంగా హత్య చేసి పరారీలో ఉన్నాడు.సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున సీఐ ఆనందరావు, ఎస్సై పెద్ద ఓబన్న కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని పారిపోయిన నిందితుడు త్వరలోనే పట్టుకుంటా మని మీడియాకు వెల్లడించారు.

# స్టీల్ ప్లాంటు నిర్వాసితుకు న్యాయం చేయాలి : ఎమ్మెల్సీ మాధవ్ కు వినతిపత్రం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 13 (ప్రజాపాలన) :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో, స్వర్గీయ అమృతరావు గారి దీక్ష తో 32 మంది ప్రాణత్యాగ ఫలితమే విశాఖ ఉక్కు కర్మాగారమి, వారి త్యాగం వృధా కాకుండా , నిర్వాసితులకు న్యాయం చేసే భాధ్యత బీజేపి తీసుకోవాలని కోరుతూ బీజేపి గాజువాక కోఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మరియు బీజేపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.వి.ఎన్ మాధవ్ కు వినతిపత్రం అందజేసారు. దీనిపై ఎమ్మెల్సీ మాధవ్ సానుకూలంగా స్పందించారని, ఈ విషయం డిల్లీ పెద్దల దృష్టికి తీసుకొని వెల్లి , ప్రతి నిర్వాసితునికి ఉద్యోగం వచ్చే విదంగా కృషి చేస్తామని అన్నారని, యాజమాన్య లోపం వలన విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లో కూరికిపోయిందని చెప్పారని మరియు దేశ ప్రదాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో గత 6 యేల్లుగా దేశ ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని , ప్రజల కోరిక మేరకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం కేంద్రం నుండి వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేసారని చెప్పారు. కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన నిర్వాసితులకు మద్దతుగా బీజేపి పోరాడుతుందని, రాష్ట్ర స్థాయి నాయకులకు ప్రజల సెంటుమెంటుని తెలియజేసామని, త్వరలో డిల్లీకి నిర్వాసితుల నాయకులను తీసుకొని వెల్లి వారికి న్యాయం చేకూరేలా చేయగల పార్టీ ఒక్క బీజేపి మాత్రమేనని చెప్పారు. ప్రతి పక్షాలు బీజేపి పై దేశ ప్రదాని మోదీ పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని కోరారు. కేంద్ర నీతిఅయోగ్ ప్రతిపాదన మేరకు ప్రకటించిన వెంటనే ఎమ్మెల్సీ మాదవ్ డిల్లీ వెల్లి కేంద్ర మంత్రులను కలసి వినతిపత్రం ద్వారా పునరాలోచన చేయాలని కోరినందుకు దన్యవాదాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు గూటూరు.శంకరరావు, నాగేశ్వరరావు, రాష్ట్ర స్తాయి నాయకులు బాటా. శ్రీనువాస్,కార్పొరేటర్ అభ్యర్థులు సిరసపల్లి. నూకరాజు, సోంబాబు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిలకర్ర. భువనేశ్వరి,జిల్లా కార్యదర్శి వర్రి.లలిత,86వ వార్డు మహిళా మోర్చా నాయకురాలు బొండా. శ్రీదేవి, ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బెండా.యల్లాజీ , 86వ వార్డు అధ్యక్షులు రమనరావు, ఉపాధ్యక్షులు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ సయోధ్య



**విజయవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** ఒక తుఫాన్ వెలిసింది. ప్రశాంతత నెలకొంది. గత నెల రోజులుగా అటు వైపు ఇటు వైపు విమర్శలు, హాట్ హాట్ కామెంట్స్. మాట్లాడుకోవడానికి వీలు లేని తిట్లు, ఎత్తులు జిత్తులు, భారీ వ్యూహాలు ఇవన్నీ ఎందుకు అంటే ఏపీలో పంచాయతీ ఎన్నికలకు ముందు జరిగిన అతి పెద్ద పంచాయతీ అన్న మాట. మొత్తానికి అత్యున్నత న్యాయ స్థానాలు కలుగచేసుకుని ఎన్నికలకు పచ్చ జెండా ఊపినా కూడా రచ్చ మాత్రం ఆగలేదు. ఇలా అటు ఎన్నికల సంఘం ఇటు రాష్ట్ర ప్రభుత్వం అన్నట్లుగా సాగిన సమరం కాస్తా తొలి విడత పంచాయతీ ఎన్నికల తరువాత కాస్తా సద్దుమణిగినట్లుగానే సీన్ కనిపిస్తోంది.రెండూ రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు. ఎవరి అధికారాలు వారికి ఉన్నాయి. అందువల్ల ఎవరినీ తక్కువ చేయాల్సిన అవసరం లేదు, దాంతో ఢీ అంటే ఢీ అంటున్న పరిస్థితి కనిపించి ఒక దశలో అసలు ఎన్నికలు జరుగుతాయా అన్న వాతావరణం కనిపించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు, ప్రభుత్వానికి మధ్య యుద్ధం జరుగుతుంది. అయితే తాజాగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జోక్యం చేసుకుని రెండు వైపులా శాంతపరచారని ప్రచారం సాగుతోంది. గవర్నర్ తో భేటీ తరువాత తొలి విడత ఏకగ్రీవాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన నిమ్మగడ్డ ఆ తరువాత జరిగిన ఏకగ్రీవాలకూ ఓకే అనేశారు. దాంతో అటు ప్రభుత్వం వైపు నుంచి కూడా ఆయనకు అనూహ్యంగా సాయం లభించింది అంటున్నారు.ఈ మధ్య ఎన్నికల సంఘం తయారు చేసిన యాప్ ని హైకోర్టు నిలిపివేసింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీద పెట్టిన ఎన్నికల సంఘం ఆంక్షలు కూడా కోర్టు ముందు నిలబడలేదు. దాంతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు కూడా వరసగా ఎదురుదెబ్బలు తగిలాయని అంటున్నారు. ఇంకో వైపు ఎన్ని అధికారాలు రాజ్యాంగబద్ధంగా కల్పించినా కూడా ప్రభుత్వ సహకారం లేకుండా ఎన్నికలు నిర్వహణ కష్టమన్న అభిప్రాయం కూడా కలిగినట్లుంది అంటున్నారు. ఇంకో వైపు ప్రభుత్వం తన బ్రహ్మాస్త్రంగా సభా హక్కుల ఉల్లంఘనను నిమ్మగడ్డ రమేష్ కుమార్ ముందుకు తేవడం వంటి పరిణామాలతో కూడా రెండు వైపులా తగ్గారని అంటున్నారు.నిమ్మగడ్డ రమేష్ కుమార్ విషయంలో మాటలు తూలవద్దని, విమర్శలు చేయవద్దని ప్రభుత్వం నుంచే ఇపుడు చిత్రంగా మౌఖిక ఆదేశాలు మంత్రులకు ప్రభుత్వ పెద్దలకు వచ్చాయని ప్రచారం సాగుతోంది. నిమ్మగడ్డ రమేష్ కుమార్ పంచాయతీ ఎన్నికల తరువాత మునిసిపల్ ఎన్నికలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను కూడా నిర్వహిస్తారని ప్రభుత్వానికి సమాచారం ఉంది. దాంతో ఆయనతో గొడవ పడడం కంటే సామరస్యంగా ఉండాలన్న తెలివిడితోనే వైసీపీ పెద్దలు కీలక నిర్ణయం తీసుకున్నారని అంటున్నార్. ఇక నిమ్మగడ్డ రమేష్ కుమార్ వైపు నుంచి కూడా ఏకగ్రీవాలకు అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో రెండు వైపులా ఇపుడు సయోధ్య పెరిగింది అంటున్నారు. మొత్తానికి నిమ్మగడ్డ హయాంలోనే అన్ని ఎన్నికలకు సిద్ధం కావడానికి వైసీపీ పెద్దలు మానసికంగా రెడీ అయ్యారని టాక్. నిమ్మగడ్డ సైతం తన హయాంలో అన్ని ఎన్నికలను నిర్వహించి గౌరవప్రదంగామే పదవి నుంచి దిగిపోవాలనుకుంటున్నారుట. మొత్తానికి అదేదో సినిమాలో బ్రహ్మానందం క్యారక్టర్ అన్నట్లుగా వారూ వీరూ చుట్టాలైపోయారా అన్న చర్చ అయితే వస్తోంది.

## తిరుపతి అభ్యర్ధి మార్పు వెనుక

తిరుపతి, ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) : తిరుపతి లోక్ సభకు ఉప ఎన్నిక నోటిఫికేషన్ ఫిబ్రవరి మధ్యలో వచ్చే అవకాశం ఉంది. మార్చి 15 నాటికి ఎన్నిక జరిగిపోవాలి. కొత్త ఎంపీ రావాలి. నిబంధనలు చెబుతున్నది ఇదే. దాంతో నెల రోజుల ముందుగా నోటిఫికేషన్ జారీ అవుతుంది. ఈ నేపధ్యంలో అందరి దృష్టి తిరుపతి ఉప ఎన్నిక మీద ఉంది. ఇక ఏపీలోని రాజకీయ పార్టీలు అయితే తిరుపతి మీద ఒక కన్నేసి ఉంచాయి. తిరుపతి సీటును గెలుచుకుని సత్తా చాటాలన్న ఉబలాటంలో టీడీపీ ఉంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏపీలో ఉనికి చాటుకోవాలనుకుంటోంది. మరి అధికార వైసీపీలో పరిస్థితి ఏంటి అన్నదే ఆసక్తికరమైన చర్చ.తిరుపతి వైసీపీకి అభ్యర్ధిగా డాక్టర్ గురుమూర్తి పేరుని అనధికారికంగా పార్టీ ఖరారు చేసింది. జగన్ ఆయనకు మాట ఇచ్చేశారు, కీలక నేతలకు కూడా ఈ సంగతి చెప్పేశారు అంటున్నారు. అయితే తిరుపతి ఉప ఎన్నిక అంటే చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. ఏడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నిక ఉంటుంది. పైగా అసలు ఎన్నికల కంటే ఈ కొసరు ఎన్నికలకు అయ్యే ఖర్చు చాలా ఎక్కువ అన్నది తెలిసిందే. ప్రతిష్టతో కూడుకున్న ఉప ఎన్నిక కావడంతో ఖర్చుకు ఆకాశమే హద్దు అంటున్నారు. మరి ఆర్ధికంగా చూస్తే గురుమూర్తికి అంత స్తోమత లేదని పార్టీ వర్గాల సమాచారం.తిరుపతి ఉప ఎన్నికల్లో పార్టీని గెలిపించడమే కాదు, అభ్యర్ధికి సంబంధించిన ఆర్ధిక భారాన్ని కూడా జిల్లాకు చెందిన నేతలు, పెద్దలు, మంత్రులు భరించాలన్నదే పార్టీ విధానంగా ఉందిట. అలా అయితే కచ్చితంగా వంద కోట్లకు తక్కువ కాకుండా ఖర్చు అవుతుందని లెక్కలు వేస్తున్నారు. ప్రతీ నియోజకవర్గానికి పది నుంచి పదిహేను కోట్లు వేసుకున్నా వంద కోట్లు పట్టుకుంటేనే తప్ప ప్రత్యర్ధులను తట్టుకుని ధాటీగా ప్రచారం చేయలేమని నేతలు అంటున్నారు. అయితే తాము ప్రచారం ఎంతైనా చేస్తాం కానీ ఖర్చు మాత్రం ఆ రేంజిలో భరించడం అంటే వల్ల కాదని పలువులు సీనియర్లు చేతులెత్తేస్తున్నారుట.అయితే తిరుపతి ఎన్నికల నోటిఫికేషన్ రాగానే జగన్ అందరికీ కూర్చోబెట్టి బాధ్యతలతో పాటు ఖర్చుల భారాన్ని కూడా తలా ఇంతా పంచుతారని అంటున్నారు. అయితే వైసీపీలో ఇపుడు మరో మాట కూడా వినిపిస్తోంది. డబ్బు ఖర్చుకు వెనకాడని వారు కొంతమంది పోటీకి రెడీ అంటున్నారుట. వారిలో ఒకరిని తెచ్చి ఎంపిక చేస్తే తమకు ఈ ఆర్ధిక భారం తప్పుతుంది కదా అని వారి సూచనట. ఆ విధంగా వంద కోట్ల దాకా ఖర్చు పెట్టడానికి ఒక మాజీ ఎంపీ కూడా రెడీ అంటున్నారుట. మరి జగన్ మనసు గురు మూర్తి మీదనే ఉంది. దాంతోనే అటు నాయకుడికి చెప్పలేక ఇటు భారం మోయలేక వైసీపీ నేతలు పరేషాన్ అవుతున్నారుట. చూడాలి మరి ఏం జరుగుతుందో

# ప్రభుత్వానికి వాలంటీర్ల టెన్షన్

**విజయవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** ఏపీ ప్రభుత్వానికి వాలంటీర్ల టెన్షన్ పట్టుకుంది. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ద్వారా పరిపాలనా పరంగా.. రాజకీయంగా మంచి ఫలితాలు సాధించవచ్చనేది ప్రభుత్వ పెద్దల వ్యూహం. వివిధ అంశాల్లో తప్పొప్పులు జరుగుతున్నా.. గ్రామ స్థాయిలో బలమైన వాలంటీర్ల వ్యవస్థ ఉంది కాబట్టి ఇబ్బందేమీ ఉండదనే భావన ఉండేది. కానీ ఉన్నట్లుండి వాలంటీర్లు రోడ్డెక్కడంతో ప్రభుత్వం ఇరుకున పడింది. దీంతో స్వయంగా సీఎం జగన్ రంగంలోకి దిగక తప్పని సరైంది. ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెచ్చిన అతి పెద్ద సంస్కరణలో గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు అతి ముఖ్యమైన అంశం. గ్రామాల్లో ప్రజల ముంగిటకు ప్రభుత్వ పథకాలను చేర్చుడానికి.. ప్రజలకు– ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టింది జగన్ సర్కార్. ప్రతి 50 ఇళ్లకు వాలంటీరును నియమించడం ద్వారా, ప్రభుత్వం కూడా ఏదైనా డేటాను సమీకరించుకోవాలనుకున్నా రాష్ట్ర వ్యాప్తంగా సమాచారాన్ని గంటల్లో సేకరించుకోగలిగే పరిస్థితి ఉండేది.ఓ విధంగా వాలంటీర్ల వ్యవస్థ జగన్ ప్రభుత్వానికి పెద్ద ఎస్సెట్. గతంలో జన్మభూమి తరహా కమిటీలు ఏర్పాటు చేస్తే, టీడీపీ మీద వచ్చిన విమర్శలే మళ్లీ వస్తాయనే ఉద్దేశ్యంతో పార్టీతో సంబంధం లేకుండానే వాలంటీర్ల వ్యవస్థను రూపొందించారు. పార్టీ కేడరును కూడా కాదని, వాలంటీర్లకే అన్ని రకాల బాధ్యతలు.. హక్కులు కట్టబెట్టింది ప్రభుత్వం. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్లు రోడ్డెక్కి ఆందోళన చేయడం ప్రభుత్వాన్ని కలవరపెడుతుంది. గ్రామ స్థాయిలో కీలకంగా ఉండే వలంటీర్లు, జీతాల పెంపు కోసం రోడ్డెక్కడం ప్రభుత్వంలో ఎవ్వరూ ఊహించని పరిణామం.తేరుకున్న ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగింది. గ్రామ వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి కొన్ని కీలక



మార్పులు..చేర్పులు చేస్తూ కొన్ని నిర్ణయాలు తీసుకుంది జగన్ సర్కార్. గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేకంగా కమిషనరేటును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్ధిక వ్యవహారాల నిర్వహణ కోసం కమిషనరేటును ఏర్పాటు చేసింది. ఈమేరకు ఏపీ ఫైనాన్షియల్ కోడ్ లో సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఆర్ధిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్ రావత్. ఈ క్రమంలో ఇక నుంచి గ్రామ వార్డు సచివాలయ, వాలంటీర్ల విభాగానికి కమిషనరేట్ కార్యాలయం విభాగాధిపతిగా ఉంటుందని స్పష్టం చేసింది సర్కార్. మరోవైపు స్వయంగా సీఎం జగన్ రంగంలోకి దిగారు. వాలంటీర్లను ఉద్దేశించి బహిరంగ లేఖ రాస్తూ గతంలో చెప్పిన అంశాలను ప్రస్తావించారు. సేవ చేయడం కోసమే వాలంటీర్లను విధుల్లోకి తీసుకున్నామని.. గౌరవ భత్యం ఇచ్చి వాలంటీరును గౌరవిస్తున్నామని గుర్తు చేశారు జగన్. వలంటీర్ల వ్యవస్థను ప్రారంభించే సందర్భంలోనే గౌరవ భృతి విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించానని.. మంచి ఉద్యోగం లభిస్తే వెళ్లిపోవాలని స్పష్టంగా చెప్పాననే విషయాన్ని లేఖలో ప్రస్తావించారు జగన్.ఇక ఇదే అంశంపై హెచ్వోడీల సమావేశంలోనూ ప్రత్యేకంగా ప్రస్తావించారు జగన్. వచ్చే ఉగాది నుంచి ప్రతి రోజూ రోజుకో నియోజకవర్గంలో వాలంటీర్ల సత్కార కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు సీఎం జగన్. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు.. ఎస్పీలు, జేసీలు పాల్గొనాలని సూచించారు. వాలంటీర్లు చేసేది సేవే కానీ.. ఉద్యోగం కాదనే విషయాన్ని హెచ్వోడీల సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు జగన్.సీఎం జగన్ స్వయంగా రంగంలోకి దిగడంతో పరిస్థితి కొంత మేర కంట్రోల్లోకి వచ్చినట్టే కన్పిస్తోంది. ఆవేశంతో ఉన్న వలంటీర్లు శాంతించినట్టే కన్పిస్తోన్నా.. అది తాత్కాలిక మా..లేక ముఖ్యమంత్రి మాటలతో పూర్తి స్థాయిలో శాంతించారా అనేది కొన్నాళ్లు ఆగితేనే కాని స్పష్టత రాదని చెప్పాలి.

# విశాఖలో మొదలైన భూ కబ్జాలు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** విశాఖ అంటే అందమైన నగరం. మరో పేరు చెప్పమంటే ప్రశాంత నగరం. ఇంకా చెప్పమంటే రిటైరైన వారికి ఆనంద ప్రస్థానం. అటువంటి విశాఖలో ఒక ఇల్లు కొనుక్కుని సాఫీగా, తాపీగా బతుకు బండి లాగించేయాలని అంతా అనుకుంటారు. ఇపుడు రాజధాని పేరిట మొదలైన హడావుడి చూసి సీనియర్ సిటిజన్లు హడలిపోతూంటే విశాఖ అందాలను ప్రేమించే వారూ వణుకుతున్నారు. ఇక విశాఖల హ్యాపీగా జాబ్స్ చేసుకునే వారు కూడా ఇకపై రద్దీ జిందగీతో గుద్దులాటేనా అని అసహనపడుతున్నారు. రాజధానిగా విశాఖ మారితే రాజయోగం ఎవరికి పడుతుంది అని సగటు జనం వేస్తున్న ప్రశ్నలూ దీనికి అదనం. ఇదీ వర్తమన విశాఖ జనం మనోగతం. ఇక విశాఖలో అసలే భూముల ధరలు ఆకాశాన్ని




తాకుతాయి. ఇపుడు రాజధాని ప్రకటనతో ఇంకా జోరు మీదున్నాయి. మరో వైపు విశాఖలో భూములకు రెక్కలు వచ్చి ఎగిరిపోతున్నాయట. నిజానికి విభజన తరువాత విశాఖలో భూ కబ్జాలు దారుణంగా పెరిగిపోయాయి. అదెంతవరకు వచ్చిందంటే ప్రజా ప్రతినిధుల ఖాళీ జాగాలను కూడా నమిలి మింగేసేటంతగా భూముల దందా సాగిపోయింది. ఇలా వేలల్లో భూములు కబ్జా గద్దలు ఆక్రమించేశాయి. దాని మీద చంద్రబాబు సర్కార్ సిట్ విచారణ జరిపించినా కూడా అసలు దోషులు బయటపడలేదు. అలా నివేదికను సైడ్ చేసేశారు. ఇపుడు ఏకంగా రాజధానే రావడంతో కబ్జా కోరుల కళ్ళల్లో మరో మారు ఆనందం కనిపిస్తోందట. విశాఖ భూముల మీద కబ్జా కోరుల కన్ను పడింది. ఇక్కడివారే కాదు, ఇతర ప్రాంతాల నుంచి కూడా లుంగీ బ్యాచులు దిగిపోతున్నాయని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఈ భూ కబ్జాల లీలలు ఏ రేంజిలో ఉన్నాయంటే ఏకంగా విశాఖ వచ్చిన వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి నా పేరు మీద ఎవరైనా భూముల దందా చేస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ మీడియాముఖంగానే అధికారులకు విన్నవించుకున్నారు. ఇతర జిల్లాల నుంచి అంగబలం, అర్ధబలం కలిగిన ఆసాములు రాత్రికి రాత్రి దిగిపోయి భూములను పరుపుని చుట్టినట్లుగా చుట్టేస్తున్నారని టాక్. పత్రం, కాగితం లేకుండానే దర్జాగా కబ్జా చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా భూకబ్జా కేసులు ఎన్నడూ లేని విధంగా గత కొన్ని నెలల్లో పెరిగిపోవడంతో విశాఖ వాసులు ఆందోళన పడుతున్నారు. నిజానికి విశాఖలో నివాసం ఉన్న వారు కాకుండా ఇక్కడ ఉద్యోగాలకు వచ్చిన వారు కూడా తమకు ఒక స్థలం ఉండాలని కొనుక్కుని ఖాళీగా ఉంచుకున్నవి కూడా కబ్జాకోర్లు చప్పరించేస్తున్నారు. ఇక ఎక్కడో విదేశాలో ఉంటూ కష్టపడి సంపాదించుకున్న సొమ్ముతో ఇక్కడ భూములు కొనుక్కున్న వారు సైతం తాజా పరిణామాలతో బెంబేలెత్తుతున్నారు. తమ భూములను కాకుండా చేస్తారా అని ఆందోళనపడుతున్నారు. ప్రభుత్వం, ప్రైవేట్ అని కాదు ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ పాగా వేస్తే కబ్జా బ్యాచులకు అధికారుల, రాజకీయ పెద్దల అండదండలు ఉండడంతో విశాఖలో భూములనీ హాంఫట్ అయిపోతున్నాయని అంటున్నారు. ఇపుడే ప్రభుత్వ పెద్దలు మేలుకుని భూదందాల మీద ఉక్కుపాదం మోపకపోతే మరో అమరావతి కథగా విశాఖ కూడా మారుతుందని నగరవాసులు అంటున్నారు.

# దుమారం రేపుతున్న పింఛన్ల రద్దు

**సూర్యప్రతినిధి – విజయవాడ**

ఏపీ లో ఇప్పుడు పెన్షన్ ల రద్దు వ్యవహారం పెద్ద దుమారమే రేపుతోంది. పింఛన్ పోయినవారు బాధతో చేస్తున్న ప్రచారం అధికారపార్టీ ని ఉక్కిరి బిక్కిరి చేసేస్తోంది. అసలు లెక్కేస్తే అర్హులు ఎవరు అంటూ పింఛన్ కోల్పోయిన వారు చేసే ఆందోళన ఇప్పుడు విపక్షానికి పెద్ద ఆయుధమే కానుంది. వాస్తవానికి విపక్షం అమరావతి ఉద్యమం పై ప్రధానంగా దృష్టి పెట్టడంతో అధికారపార్టీ ఎంతోకొంత ఊపిరి పీల్చుకుంటుంది కానీ లేకపోతే పింఛన్ రద్దు అయిన బాధితులతో టిడిపి ఉద్యమాలు చేస్తే అధికారపార్టీకి ఇక్కట్లు తప్పవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం పింఛన్లు ఇబ్బడిముబ్బడిగా పెంచుకుంటూ పోవడమే కాదు వారికి ఇచ్చే మొత్తాన్ని 75 రూపాయల నుంచి వెయ్యి రూపాయలు, ఆ తరువాత రెండువేలరూపాయలు ప్రస్తుతం రెండువేల రెండు వందల యాభై రూపాయలు వరకు ప్రభుత్వాలు పెంచుకుంటూ వచ్చాయి. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎంతోకొంత బాసటగా నిలవాలని శ్రీకారం చుట్టబడిన ఈ పథకం రాజకీయ పార్టీలకు ఓటుబ్యాంక్ గా కనిపిస్తుంది. దాంతో పోటాపోటీగా




అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన పార్టీలు ఈ మొత్తాన్ని పెంచుకుంటూ పోతున్నాయి. ఇలా చేయడంతో ఖజానాపై మోయలేని భారం పడుతుంది. అయితే ఈ దశలో జగన్ సర్కార్ సాహసోపేత నిర్ణయం తీసుకుంది. అనర్హులైన వారిని గుర్తించి పెన్షన్ లు నిర్మొహమాటంగా తొలగించడం మొదలు పెట్టింది. దాంతో తేనే తుట్టె కదిలినట్లే అయ్యింది.విద్యుత్ బిల్లు అధికంగా చెల్లించే ఆదాయ వర్గాలను గుర్తించి వారి పెన్షన్ లను తొలగిస్తున్నారు. సొంత ఇల్లు 70 గజాలు దాటి వుండే వారు, కార్లు వున్నవారిని గుర్తించి చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం ఆధార్, పాన్ కార్డు ల ద్వారా వారి ఆస్తిపాస్తుల వివరాలు పూర్తిగా యంత్రాంగం పరిశీలించి ఈ చర్యలు మొదలు పెట్టింది. ఇప్పటికే ఏపీ లో తెల్లరేషన్ కార్డు ల జారీ కూడా అస్థవ్యస్తంగానే ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా జారీ చేసేసారు. ప్రతి సంక్షేమ పథకానికి తెల్లరేషన్ కార్డు అన్నది ప్రాతిపదికగా మారింది. దీన్ని కూడా ప్రక్షాళన చేయడానికి జగన్ సర్కార్ రంగంలోకి గ్రామ వాలంటీర్లను ప్రయోగిస్తుందన్న ప్రచారం ఇప్పటికే మొదలైంది. దాంతో ఇన్నాళ్లు ఈ కార్డుల ద్వారా అన్ని సౌకర్యాలను పొందుతున్నవారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రద్దు అయినవాళ్ళు, అవుతాయని ఆందోళన చెందుతున్న వారు సర్కార్ తీరుపై దుమ్మెత్తి పోయడం మొదలు పెట్టేశారు. కొత్తగా ప్రభుత్వం ఇవ్వకపోయినా ఫర్వాలేదు కానీ ఇచ్చింది పీకేస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికలను ఇప్పటికే ప్రభుత్వం గమనించింది. దాంతో వాలంటీర్లతో రీ సర్వే చేయించి వీలైనంత మందివి పునరుద్ధరించాలని డిసైడ్ అయ్యినట్లు సర్కార్ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. అయితే ఈ చర్యలు అధికారపార్టీకి ఉపశమనం కలిగిస్తాయో లేదో చూడాలి.

# అంతా అనుకున్నట్టే గానీ...

**విజయవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాపాలన) :** పంచాయతీ ఎన్నికలను ముందుకు తెచ్చి నిమ్మగడ్డ రమేష్ కుమార్ తెలుగుదేశం పార్టీ నెత్తిన పాలు పోశారు. వైసీపీ ఊహించినట్లే జరుగుతుంది. గ్రామాల్లో కక్షలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్, వార్డు పదవుల కోసం గ్రూపులుగా విడిపోయారు. అధికార వైసీపీలోనే గ్రూపులు మొదలయ్యాయి. చంద్రబాబుకు కావాల్సిందిదే. ఇప్పటి వరకూ జగన్ ప్రభుత్వంపై నిరసనను తెలపడానికి కూడా భయపడిన టీడీపీ నేతలు ఒక్కొక్కరుగా బయటకు వస్తుండటంతో చంద్రబాబులో ఉత్సాహం రెట్టింపయింది.అందుకే తొలి నుంచి పంచాయతీ ఎన్నికలను జరపవద్దంటూ వైసీపీ గోల గోల చేసింది. అయినా న్యాయస్థానం ఉత్తర్వులతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ మధ్యలో ఆగిపోయిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను జరపకుండా పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. దీనికి వైసీపీ అభ్యంతరం చెబుతున్నా పట్టించుకోకుండా ముందుకు వెళ్లారు. అదే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు కలిసి వచ్చిందిబలవంతపు ఏకగ్రీవాలు అనేక చోట్ల జరిగినప్పటికీ అక్కడ టీడీపీ వర్గం మరింత పటిష్టమయిందన్నది వాస్తవం. పంచాయతీ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నిత్యం వారితో మాట్లాడుతుండటం, వైసీపీ నేతలు దాడులు చేసిన నేతలతో నేరుగా ఫోన్ లో టచ్ లోకి వెళుతుడటం వంటివి పార్టీ క్యాడర్ లో ధైర్యాన్ని నింపాయంటున్నారు. పంచాయతీ ఎన్నికలు, పార్టీ గుర్తులేని ఎన్నికలు అని వదిలేయకుండా చంద్రబాబు దీనికోసం అంతర్గత కమిటీలను నియమించారు.న్యాయ సలహాలు, సహకారం ఉచితంగా ఇచ్చేందుకు ఇరవై నాలుగు గంటలు పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ లీగల్ సెల్ ను అందుబాటులో ఉంచారు. కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం అన్ని జిల్లాల్లో గ్రామాల వారీగా పార్టీ నేతలు రోడ్లపైకి వస్తున్నారన్న నివేదికలు చంద్రబాబులో ఆనందాన్ని నింపాయి. చంద్రబాబు కోరుకున్నదీ ఇదే. ఇరవై నెలలుగా జరగనది కేవలం ఇరవై రోజుల్లోనే పరిస్థితి మారిందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద పంచాయతీ ఎన్నికలు టీడీపీలో జోష్ ను నింపాయని చెప్పక తప్పదు.




# సైలెంట్ అయిపోయిన అన్నపూర్ణ బ్యానర్..!




తెలుగులో ఎన్నో మంచి చిత్రాలను నిర్మించి అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా నిలిచింది 'అన్నపూర్ణ స్టూడియోస్'. అక్కినేని ఫ్యామిలీ ఆధ్వర్యంలో నడిచే ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి 'శివ' 'మన్మథుడు' 'సత్యం' 'మాస్' 'నిన్నే పెళ్లాడతా' 'సూపర్' 'ఉయ్యాల జంపాల' 'మనం' 'ఒక లైలా కోసం' 'సోగ్గాడే చిన్ని నాయనా' 'రారండోయ్ వేడుక చూద్దాం' 'హలో' వంటి సినిమాలు వచ్చాయి. అయితే కంటెంట్ కి ప్రాధాన్యం ఇస్తూ సినిమాలు తీసే అన్నపూర్ణ ప్రొడక్షన్ హౌస్.. అన్నపూర్ణ స్టూడియో ఉన్నంత బిజీగా లేదని టాక్ నడుస్తోంది. అన్నపూర్ణ బ్యానర్‌లో అక్కినేని నాగార్జున హీరోగా వచ్చిన 'మన్మథుడు 2' సినిమా డిజాస్టర్ గా మిగిలిపోయింది. అప్పటి నుంచి ఈ బ్యానర్ లో మరో సినిమా రాలేదు.


మధ్యలో 'లూజర్' అనే వెబ్ సిరీస్ లో భాగస్వామ్యం అయినప్పటికీ.. మరో కొత్త ప్రాజెక్ట్ ఇంతవరకు ప్రకటించలేదు. ప్రస్తు తం టాలీవుడ్ లో ఉన్న పెద్ద నిర్మాణ సంస్థలన్నీ క్రేజీ ప్రాజెక్ట్స్ లైన్ లో పెడుతూ దూసుకువెళ్తున్నారు. అన్నపూర్ణ వారు మాత్రం సైలెంటు గా ఉ ంటున్నారనే కామెంట్స్ వస్తున్నాయి. నిజానికి 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రానికి సీక్వెల్ గా 'బం గార్రాజు' అనే సినిమా చేయను న్నట్లు ఎప్పుడో ప్రకటించారు. హోమ్ ప్రొడక్షన్ లో నాగార్జున హీరోగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా చేయాల్సి ఉంది. ఎప్పటి నుంచో ఈ సినిమా ఉంటుం దని ఊరిస్తూ వస్తున్నారు. డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ కూడా అలానే ఈ బ్యానర్ నే నమ్ముకుని ఆ కాంపౌండ్ లోనే మూడేళ్లుగా వెయిట్ చేస్తు న్నాడు. కానీ ఇంత వరకు 'బంగా ర్రాజు' సినిమాపై క్లారిటీ రావడం లేదు. మరి త్వరలోనే దీనిపై ఓ అనౌన్స్ మెంట్ ఇచ్చి ఈ వార్తలకు ముగింపు పలుకుతారేమో చూడాలి. తెలుగులో ఎన్నో మంచి చిత్రాలను నిర్మించి అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒక టిగా నిలిచింది 'అన్నపూర్ణ స్టూడి యోస్'. అక్కినేని ఫ్యామిలీ ఆధ్వర్యం లో నడిచే ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి 'శివ' 'మన్మథుడు' 'సత్యం' 'మాస్' 'నిన్నే పెళ్లాడతా' 'సూపర్' 'ఉయ్యాల జంపాల' 'మనం' 'ఒక లైలా కోసం' 'సోగ్గాడే చిన్ని నా యనా' 'రారండోయ్ వేడుక చూ ద్దాం' 'హలో' వంటి సినిమాలు వచ్చాయి. అయితే కంటెంట్ కి ప్రాధాన్యం ఇస్తూ సినిమాలు తీసే అన్నపూర్ణ ప్రొడక్షన్ హౌస్.. అన్నపూర్ణ స్టూడియో ఉన్నంత బిజీగా లేదని టాక్ నడుస్తోంది. అన్నపూర్ణ బ్యానర్ లో అక్కినేని నాగార్జున హీరోగా వచ్చిన 'మన్మథు డు 2' సినిమా డిజాస్టర్ గా మిగిలి పోయింది. అప్పటి నుంచి ఈ బ్యానర్ లో మరో సినిమా రాలేదు. మధ్యలో 'లూజర్' అనే వెబ్ సిరీస్ లో భాగస్వామ్యం అయినప్పటికీ.. మరో కొత్త ప్రాజెక్ట్ ఇంతవరకు ప్రకటించలేదు. ప్రస్తుతం టాలీవుడ్ లో ఉన్న పెద్ద నిర్మాణ సంస్థలన్నీ క్రేజీ ప్రాజెక్ట్స్ లైన్ లో పెడుతూ దూసుకువెళ్తున్నారు. అన్నపూర్ణ వారు మాత్రం సైలెంటుగా ఉ ంటున్నారనే కామెంట్స్ వస్తున్నాయి. నిజానికి 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రానికి సీక్వెల్ గా 'బంగార్రాజు' అనే సినిమా చేయనున్నట్లు ఎప్పుడో ప్రకటించారు. హోమ్ ప్రొడక్షన్ లో నాగార్జున హీరోగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా చేయాల్సి ఉంది. ఎప్పటి నుంచో ఈ సినిమా ఉంటుందని ఊరిస్తూ వస్తున్నారు. డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ కూడా అలానే ఈ బ్యానర్ నే నమ్ముకుని ఆ కాంపౌండ్ లోనే మూడేళ్లుగా వెయిట్ చేస్తున్నాడు. కానీ ఇంత వరకు 'బంగార్రాజు' సినిమాపై క్లారిటీ రావడం లేదు. మరి త్వరలోనే దీనిపై ఓ అనౌన్స్ మెంట్ ఇచ్చి ఈ వార్తలకు ముగింపు పలుకుతారేమో చూడాలి.

# చిరు - వెంకీ మధ్య బాక్సాఫీస్ వార్ ఉండబోతుందా..?



టాలీవుడ్‌లో ఈ మధ్య మేకర్స్ అందరూ పోటీపడి మరీ రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేయడంతో కొన్ని సినిమాల మధ్య ఆసక్తికరమైన పోటీ నెలకొనే పరిస్థితులు నెలకొన్నాయి. విక్టరీ వెంకటేష్ - దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల కాంబోలో వస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'నారప్ప' ని మే 14న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో మెగాస్టార్ చిరంజీవి - దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న 'ఆచార్య' సినిమాని సమ్మర్ కానుకగా మే 13న రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేశారు. దీంతో ఇద్దరు సీనియర్ హీరోల మధ్య బాక్సాఫీస్ వార్ అనివార్యమైంది. 'నారప్ప' చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సురేష్ బాబు మరియు కలైపులి ఎస్.థాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'ఆచార్య'ను సురేఖ కొణిదెల సమర్ప ణలో మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్ మరి యు కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ బ్యానర్స్ పై రామ్ చరణ్ - నిరంజన్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఏదో హడావిడిలో పక్క పక్కనే ఒక రోజు గ్యాప్ తో సినిమాలు వస్తున్నాయని అనౌన్స్ మెంట్ ఇచ్చినంత మాత్రాన ఇద్దరు సీనియర్ హీరోలు బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ ఎలా షేర్ చేసుకుంటారనే డిస్కషన్ సినీ వర్గాల్లో జరుగుతోంది. అలానే చిరుతో పోటీకి సురేశ్ బాబు ఎలా ఒప్పుకుంటాడని ఆలోచిస్తున్నారు. అయితే వెంకీ అనుకున్న టైమ్ కి వచ్చేస్తాడేమో కానీ మెగాస్టార్ మాత్రం డౌటే అని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ఎందుకంటే 'నారప్ప' సినిమాని వెంకటేష్ ఇప్పటికే పూర్తి చేసి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుతున్నాడు. 'ఆచార్య' ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ఆ తరువాత విఎఫ్ఎక్స్ వర్క్ కూడా పెండిం గ్ ఉంటుంది. అందులోను సినిమా రష్ చూసుకొని కొరటాల శివ రీషూ ట్స్ చేసే అవకాశాలు లేకపోలేదు. ఇవన్నీ చూసుకుంటే చిరు - వెంకీ మధ్య వార్ ఉ ండకపోవచ్చని అంటున్నారు.

# 'ఉప్పెన' కోసం కెరీర్‌ను పణంగా పెట్టాడు.. నేనైతే చేసే వాణ్ణికాదు : నాగబాబు



వైష్ణవ్ తేజ్ డెబ్యూ మూవీ 'ఉప్పెన' థియేటర్లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. క్లైమాక్స్ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ.. ఓవరాల్ గా సినిమాపై పాజిటివ్ ఇంప్రెషనే పడింది. ముఖ్యంగా ఆ ముగ్గురి గురించే మట్లాడుకుంటున్నారు ఆడియన్స్. తెరపైన హీరో హీరోయిన్ నటన.. తెరవెనక దర్శకుడి పనితనంపై ఓ రేంజ్ లో డిస్కషన్ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే.. ఉప్పెన పై మెగా బ్రదర్ నాగబాబు తన రివ్యూ చెప్పారు. మరి ఆయన కోణం ఏంటో.. ఆయన మాటల్లోనే చూద్దాం.. 'ఉప్పెన సినిమా చూశాను. ఈ సినిమా చూసిన తర్వాత నాలో చాలా ఫీలింగ్స్ కలిగాయి. ముందుగా.. ఈ రిస్క్ కంటెంట్ను ఒడ్డుకు చేర్చినందుకు మైత్రీ మూవీస్ సుకుమార్ రైటింగ్స్ ను అభినందిస్తున్నాను. కోట్ల రూపాయలతో కూడిన వ్యవహారాన్ని వారు ధైర్యంగా భుజాన మోసినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నేనే గనక ఈ సినిమా నిర్మించాల్సి వస్తే.. చేసే వాణ్ని కాదు. రిస్క్ అంటే డూ ఆర్ డై. అది నేను చేయను. తొలి సినిమాలోనే వైష్ణవ్ ఇలాంటి సబ్జెక్ట్ ను ఎంచుకున్నాడు. అందులోనే వాడి ధైర్యం ఉంది. ఇంత రిస్క్ కంటెంట్ను ఒప్పుకోవడమే పెద్ద రిస్క్. అలాంటి సినిమాను చేయడమే కాకుండా.. అందరితో ఒప్పించాడు. ఈ కథను తొలి సినిమాగా చేయాలా వద్దా? అని నన్ను అడిగితే.. నేనైతే అంగీకరించే వాడిని కాదు. వైష్ణవ్కు మున్ముందు ఇంకా సూపర్హిట్లు రావొచ్చు. కానీ.. ఇంత రిస్క్ ఉన్న సినిమా మాత్రం రాకపో వచ్చు. మెగా వారసత్వాన్ని కాకుం డా.. సినిమాలో అశీర్వాదం క్యారె క్టర్ మాత్రమే కనిపించేలా నటించాడు. ఇక ఉప్పెన సినిమాలో విజయ్ సేతుపతి ఫెర్ఫార్మెన్ అన్ బిలివబుల్. ఆయన హాలీవుడ్ రేంజ్ ఫెర్ఫార్మర్. అతడి సినిమాలు చాలా చూశాను. పిజ్జా సినిమా చూసినప్పుడే ఏంటీ ఇలా చేస్తున్నాడు? అనే ఫీలింగ్ కలిగింది. మళ్లీ చూసినప్పుడు అర్థమైంది. ఆయన తనలోని నటుడిని కాకుండా క్యారెక్టర్ను ఎలివేట్ చేస్తున్నాడని! క్యారెక్టర్కు ఎంత కావాలో అంతే చేస్తాడు సేతుపతి. ఇది డైరెక్టర్ బుచ్చిబాబు కథ. ఆయన పుట్టిపెరిగిన ప్రాంతం గురించి గొప్ప చూపించాలని అనుకున్నాడేమో. కానీ.. ఇలాంటి కథను సినిమాకు ఎంచుకోవడం అంటే.. ఖచ్చితంగా కెరీర్ను పణంగా పెట్టడమే. చావోరేవో తేల్చుకోవాల్సి ఉంటుంది. అలాంటి కథను అద్భుతంగా హ్యాండిల్ చేశాడు."







Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com